

# నేటిధాత్రి®
21st ANNIVERSARY 2004-2025
తెలుగు వార్త పత్రిక

Scan QR to hear and read this news in our Netidhatri

గురువారం 5-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 264 రూ॥ 6.00







# "With the "GM"s Support, Why Worry?




## "Netidhatri" news creates a sensation in Delhi?






## From Plan A to Plan B?

- "FCI GM" gives new advice to millers?
- FCI GM's Plan a "bumper offer" blasted?
- Emails after emails to the Union Minister?
- The stopped bumper offer plan?
- Boiled rice millers are overjoyed with the new idea given by the "GM"?
- With the accounts of 15 lakh tonnes of rice being revealed, they have been caught red-handed?
- They already owe the government Rs. "12,000crore"?
- If they take the Rabi season paddy, another Rs. "12,000crore"? in new dues will accumulate?
- The tender paddy dues from the past, amounting to over "Rs. 4,000 crore" are still pending?
- If all these are added up, the dues from the boiled rice millers will amount to at least Rs.20000crores?
- **If these dues are collected, all the promises made by the government can be implemented in one go?**
- "Go to Delhi with the letter written by Minister Uttam Kumar Reddy in the past?"
- "I will talk to the Union Minister again," the "GM" assures?
- A scheme to cover the dues with the Yasangi paddy?
- Another backdoor attempt to get the centre to take 15 lakh tonnes of boiled rice?
- Even though the centre is completely refusing, the "FCI GM" is making another diplomatic effort to convince them?
- A strategy using the letter written by Minister Uttam Kumar Reddy in the past as leverage?
- Even if asked to supply boiled rice immediately, the millers don't have a single grain of rice?
- The wickedness of the millers who are completely deceiving the centre and the state with empty hands?
- They cannot supply rice until the Yasangi crop is harvested?
- Yet, they are acting as if they have rice?
- The boiled rice millers sold the rice a long time ago and washed their hands of it?
- With the government conducting vigilance raids, they are becoming like rats caught in a trap?
- They cannot supply boiled rice even if asked to do so immediately?
- They sold the rice last year and made money? And hoarded it? Have they cheated the government?
- The boiled rice millers did not anticipate that the government would conduct vigilance raids?
- With the accounts of 15 lakh tonnes of rice being revealed, they have been caught red-handed?




Hyderabad, Netidhatri:

Perhaps this is what is meant by "a thousand problems require a million solutions"! Is it with the support of government officials that those who are diverting government funds, selling rice illegally, accumulating assets, and amassing crores of rupees are still looking for ways to cheat the government? It sounds bizarre. How can the system improve when the officials, who are responsible for taking action against those who cheated the government, are addicted to bribes and are committing frauds while drawing government salaries? Farmers toil for months to cultivate paddy, which the government then purchases. The boiled rice millers, who are supposed to process this paddy into rice, are selling the rice illegally and earning crores. They are brazenly selling the rice that should be returned to the government. They are showing a defiant attitude towards the gover nment. When the government exerts even a little pressure, they are trying to collude with corrupt officials to further deceive the government. Is this how the system works? Is this the duty of those who are supposed to be fulfilling their responsibilities? Are the millers, who are supposed to process the paddy given by the government into rice and return it to the government, allowed to sell it as they please? Moreover, when the government is conducting vigilance raids, are they colluding with officials to engage in even more fraudulent activities? Is this the job of the millers? Taking advantage of the lenient attitude of the governments, some millers are playing games and completely deceiving the government. So, what exactly happened is that all the boiled rice millers in Telangana state owe the government approximately 15 lakh metric tons of rice. Its value is thousands of crores of rupees. Many subsidies that the state government is supposed to receive from the central government through the FCI (Food Corporation of India) are pending. The government is trying to get them released. During this time, the government requested the central government to accept the boiled rice available in Telangana. The central government clearly stated that it does not need boiled rice! "If you have raw rice, give that. We will only accept raw rice." The central government expressed its willingness to accept 15 lakh metric tons of rice from the state government. This is where the real problem arose. Currently, the boiled rice millers do not have a single grain of rice. They don't even have boiled rice. The state government also needs some time to make up for those 15 lakh metric tons of rice. They need to ensure that there is no pressure from the government. Moreover, they need to find a way to make the central government purchase boiled rice. For this purpose, all the millers in Telangana met with the General Manager of the Food Corporation of India (FCI) in Telangana. They explained their situation. It is also reported that the GM said he would resolve the situation if he was given twenty crore rupees. As part of this, one crore rupees were to be given upfront. A deal was struck between the millers and contractors that the remaining amount would be given as soon as permission was obtained from the central minister. This information reached Netidhatri. Immediately, Netidhatri revealed what was happening, prominently publishing the news as "FCI GM's Bumper Offer." The news reached Delhi, and the deal was cancelled. The central government became serious. The GM threw up his hands, saying he couldn't do anything more. However, he whispered to the millers that even if Plan A failed, he had a Plan B. He advised them that they could complete the work using the letter previously written by the state government to the central government. This is because the then State Civil Supplies Minister, Uttam Kumar Reddy, had written to the central government stating that there were 15 lakh metric tons of boiled rice in Telangana and that it should be purchased. However, the central government did not agree at that time. Now, it has clearly stated that it does not want boiled rice at all. It said that it would accept the rice only if it was raw rice. The government also wanted to somehow rescue the boiled rice millers. But the government was unaware of the misdeeds of the boiled rice millers. It did not realize that the boiled rice millers were deceiving the government. However, according to reliable information, Minister Uttam Kumar Reddy has now asked them to go to Delhi with the letter he wrote, saying that he would speak to the central minister again. This is where the real problem lies. Even if the central government agrees, the millers don't have a single grain of rice to give. Unless the Yasangi crop arrives and the government allocates the paddy for milling, the boiled rice millers will not have any rice. They have to deceive the state government until the Yasangi crop arrives and convince the central government. This is the real scheme of the boiled rice millers. Even without a single grain of rice in their hands, the millers are playing a new drama to convince the central government. The GM will ensure that the millers supply the rice to the FCI. With that, the dues that the state government owes from the central government will be released. Then there will be no pressure on the boiled rice millers from the government. The fact that they don't have any rice will not be known at all. This is the real plan. Everyone has hatched this plan to completely deceive the government. They are pulling the wool over the government's eyes. However, there is another huge twist here. The boiled rice millers collectively owe the government approximately Rs. 12,000 crore. However, some of them have paid their dues. But those who pose as leaders, the big millers, have accumulated huge arrears. These arrears date back to the last year's Kharif season. These outstanding payments have reached Rs. 12,000 crore. Now, if they are given the Yasangi paddy again, another Rs. 12,000 crore will be added to the arrears. This means that the total arrears for two years will amount to Rs. 24,000 crore. Even if some payments are made, the outstanding amount will still be around Rs. 20,000 crore. In addition to this, these millers still owe approximately Rs. 4,000 crore from previous paddy tenders. They haven't paid those either. If all the arrears are calculated, the total outstanding amount is likely to be around Rs. 25,000 crore. This is completely sinking the state government. Every year they take the paddy, sell it, and when the government pressures them, they pay a little here and there. But the large sums of arrears are kept pending. If the government responds now and recovers these arrears, it can implement welfare schemes every year without any shortage of funds. It can also announce new schemes and run the administration without incurring debts. Thousands of crores of rupees are stuck with the millers. Yet, shedding crocodile tears, the millers are trying even harder to gain sympathy. Each miller is earning hundreds of crores of rupees. The officials who are supposed to control such millers and recover the arrears from them have become accustomed to bribes. They are pocketing the bribes given by the millers. They are deceiving the government. They are swindling public money. They are completely ruining the government. Even central government officials are supporting such millers. The millers and the officials together are completely defrauding the government. They are accumulating crores of rupees through deception. If the government wakes up now, it can recover the dues from the millers by putting pressure on them. It can prevent the millers' dues from piling up like a mountain. Action can be taken against the millers who are cheating the government. That's the matter!!



నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®


తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

గురువారం 5-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 264 రూ॥ 6.00






ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

# "డిఆర్"కక్కుర్తి..

# బాధితుల "నోట్లో మట్టి"?



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888



## కమీషన్ల మీద కమీషన్లు.."డిఆర్". "నేటిధాత్రి" మీద చిందులు?

## నాకు పెద్ద పెద్ద వాళ్లు తెలుసని "డిఆర్". "నేటిధాత్రి"ని హెచ్చరిస్తున్నాడు?

## "డిఆర్"కు తెలిసిన పెద్దవాళ్ళు పేదలకు అన్యాయం చెయ్యమని చెప్పారా?

- బాధితుల సొమ్ము కనక దుర్గ చిట్ కంపెనీకి ఇవ్వమని చెప్పారా?
- ఓ నలుగురు బాధితులకు ఎంతో కొంత ఇచ్చి, మిగతా సొమ్ము మింగమని చెప్పారా?
- "డిఆర్" కు దైర్యముంటే మీ వెనకాల వున్న పెద్దలేవరో చెప్పండి?
- ఆ పెద్ద నాయకుడినే "నేటిధాత్రి" అడుగుతుంది.
- "డిఆర్" వెనకాల ఉన్నది మీరేనా అని నిలదీస్తుంది?
- బాధితులందరికీ న్యాయం జరిగేదాకా పోరాటం ఆపదు?

## నాయకుల పేరు చెప్పి తప్పించుకోవాలనుకుంటే "నేటిధాత్రి" విడిచి పెట్టే మీడియా కాదు

## "నేటిధాత్రి" మీద కేసు వేస్తామంటే బెదిరిపోయే రకం "నేటిధాత్రి" కాదు

- బాధితులకు న్యాయం చెయ్యమంటే "నేటిధాత్రి" అంతు చూస్తానంటే వణికిపోరు?
- బాధితుల పక్షాన కాకుండా, మోసగాళ్ల న్యాయం చేస్తూ గురువింద నీతులా ?

## మున్సిపల్ ఎన్నికల వేళ ప్రభుత్వాన్ని బాధితుల చేత తిట్టిస్తావా?

- బాధితులకు అన్యాయం చేస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తావా?
- కాంగ్రెస్ పార్టీ నాయకులారా "డిఆర్" ఏం చేస్తున్నాడో గమనించండి?

## "నేటిధాత్రి" వార్తను చదవండి?

- బాధితులకు "డిఆర్" చేస్తున్న మోసం తెలుసుకోండి?
- బాధితులందరికీ న్యాయం జరగాలని ప్రభుత్వం "జీవో" జారిచేసింది?

## సీఎం. రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బాధితుల కోసం ఆలోచించారు

- అధికారులు మోసగాళ్ళకు అండగా నిలుస్తున్నారు?
- బాధితులు ఇప్పటికే అన్యాయమై పోయారు?
- 8 సంవత్సరాలుగా నరకం అనుభవిస్తున్నారు?
- బాధితులు కడుపు కట్టుకొని చిట్ వేస్తే అన్యాయం చేసారు?

- పేదలు కష్టపడి సంపాదించుకున్న సొమ్ము చిట్ కంపెనీ మింగింది?

## పేదలకు అన్యాయం జరగొద్దని ప్రభుత్వం "జీవో" తెచ్చింది?

- బాధితులకు న్యాయం చేస్తే కమిషన్ రాదు?
- బాధితుల చెక్కులు చింపిండు! దొంగలకు చెక్కులు ఇచ్చిండు!?
- ప్రభుత్వం దర్యాప్తు చేస్తే అసలు మోసం తెలుస్తుంది?

హైదరాబాద్, నేటిధాత్రి:

మంచి చెబితే ఈసమాజంలో కొంత మంది వినరు. చెడు మాటలే ఎక్కువగా వుంటారు. కాసులకు కక్కుర్తి పడేవారికి మంచి

మిగతా 12లో




# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక
21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



## న్యాయవాదులకు ఆహ్వానం
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలో 21 సంవత్సరాల అనుభవం కలిగిన "నేటిధాత్రి" పత్రికలో "లీగల్ టీం" లో చేరడానికి జిల్లాల వారీగా ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన ఆశావాహులైన న్యాయవాదులకు ఆహ్వానం.

ఆసక్తి కలిగిన న్యాయవాదులు బయోడేటాను కింది నెంబర్లకు వాట్సాప్ ద్వారా పంపించగలరు.

"నేటిధాత్రి" కార్యాలయము. రోడ్ నెం. 3, బంజరహిల్స్,హైదరాబాద్
9908658888, 9989138678, 6281849354




గురువారం 5-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 264 రూ॥ 6.00














# సిట్ విచారణ తర్వాత కేసీఆర్‌లో ఆత్మవిశ్వాసం



## తొలిసారి మీడియాకు అన్ని అంశాలపై వివరణ

## కాంగ్రెస్ కంటే రేవంత్‌నే టార్గెట్ చేసుకున్న బీఆర్ఎస్



- పచ్చమీడియా అండతో కేసీఆర్‌పై దూకుడు పెంచిన రేవంత్
- మున్సిపల్ ఎన్నికల ముందు కాంగ్రెస్,బీఆర్ఎస్‌ల మధ్య పోరాటం
- మున్సిపల్ ఎన్నికలు బీఆర్ఎస్‌కు అనుకూలమైతే రేవంత్‌కు కష్టం
- కాంగ్రెస్ బాగా పుంజుకుంటే బీఆర్ఎస్‌పై రేవంత్ ఉక్కుపాదం
- ఒకవేళ కేసీఆర్ లేదా కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే రణరంగంగా రాష్ట్రం

**హైదరాబాద్, నేటిధాత్రి:**
కేసీఆర్‌ను సిట్ విచారించిన తర్వాత అనుకున్న విధంగానే తెలంగాణ రాజకీయాల్లో నాటకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అంతకుముందు హరీష్‌రావు, కేటీఆర్‌లను సిట్ విచారణకు పిలిచినప్పుడే కొంత గందరగోళం ఏర్పడింది. ఇప్పుడు ఏకంగా కేసీఆర్‌నే ప్రశ్నించడానికి పిలవడటం బీఆర్ఎస్ నాయకులకు ఎంతమాత్రం మింగుడుపడటంలేదు. ఇదిలావుండగా రావి నారాయణరెడ్డి జాతీయ పురస్కారాన్ని జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డికి అందజేసిన సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ చేసిన వ్యాఖ్యలతో గులాబీ దళంలో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. రావి నారాయణరెడ్డి సర్వం త్యాగం చేసిన గొప్ప నాయకుడు. ఆయన నిబద్ధ రాజకీయాలు, సైద్ధాంతిక నిబద్ధత అన్ని కాలాల్లో చిరస్మరణీయమనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. అయితే తెలంగాణ పేరు చెప్పి వేలకోట్లు సంపాదించినవారు జాతిపిత ఎట్లా అవుతారని ఆయన ప్రశ్నించడం ఇప్పుడు తెలంగాణలో రాజకీయ గందరగోళానికి కారణం. నాటి రాజకీయ నిబద్ధత వేరు, నేటి రాజకీయ అవసరం, పరిణామ క్రమం వేరన్న సంగతి ఇక్కడ గుర్తుంచుకోవాలి. సర్వం త్యాగం చేసిన నాటి నాయకులు తమ నిబద్ధత ఆధారంగా సమాజంపై తమదంటూ ఒక బలీయమైన ముద్రను వేసారు. నాటి కాలమాన పరిస్థితులు అటువంటివి. కానీ నేడు అంతటి నిబద్ధత ప్రదర్శించే నాయకులను రాజకీయాల్లోకే రానీయకపోగా, అవసరానికి కర్వేపాకులా వాడుకొని వదిలేసే దౌర్భాగ్య రాజకీయాలు నడిచే కాలమిది. నాటి కాలానికి అటువంటి త్యాగశీల నాయకులుండటం వల్లనే తెలంగాణ విముక్తి సాధ్యమైంది. నేడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. నాటి నిబద్ధత నేడు పనిచేయదు, నేటి రాజకీయ వ్యాపారం నాడు లేదు...అంతటి డబ్బు కూడా నాడు చలామణిలో వుండేది కాదు. దీన్ని అట్లావుంచితే ప్రస్తుతం తప్పు చేసినవారు శిక్ష అనుభవించకతప్పదనేది రేవంత్ చెబుతున్న మాట. కరక్టే! ఇందులో ఎటువంటి సందేహం లేదు. కానీ ఫోన్ ట్యాపింగే అధికారంలోని రాజకీయ పార్టీకి సంబంధం లేనప్పుడు ఇక్కడ తప్పు జరిగిందన్న ప్రశ్నే లేదన్నది బీఆర్ఎస్ వాదన. అది ప్రభుత్వ విధానాల్లో ఒక భాగం కనుక పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఇంటెలిజెన్స్ విభాగం సమాచారం సేకరించి ముఖ్యమంత్రికి నివేదించడం తప్పనిసరి అన్నది కేసీఆర్‌తో పాటు ఇతర బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నదాంట్లో నిజముంది. కాకపోతే ఈ విధానాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందన్న ఆరోపణపై సిట్ విచారణ కొనసాగుతోంది. ఈ విచారణ ఎంతగా సాగదీసినా అధికారంలో వున్న ఏ ప్రభుత్వమైనా సాధించేదేమీ వుండదు. కేవలం ప్రచారం పొందడం, ప్రత్యర్థులను దోషులుగా చిత్రీకరించడం తప్ప! ఇది అధికార కాంగ్రెస్‌కే కాదు, బీఆర్ఎస్‌కూ వర్తిస్తుంది.

ఈనెల 1వ తేదీన ఫోన్ ట్యాపింగ్‌పై సిట్, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును ఐదు గంటలపాటు విచారించింది. కక్షసాధింపు చర్యల్లో భాగంగా దీన్ని ఒకప్పటి దూరదర్శన్ సీరియల్ "విక్రమ్ ఔర్ భేతాళ్" మాదిరిగా రేవంత్ ప్రభుత్వం నడుపుతోందన్నది బీఆర్ఎస్ నాయకుల ఆరోపణ. ఎటూ తేలని ఈ సాగదీత విచారణపై తెలంగాణ ప్రజల్లో కూడా ఇదే రకమైన అభిప్రాయం ఏర్పడే అవకాశముంది. అటువంటి అభిప్రాయం ఏర్పరచడానికి బీఆర్ఎస్ చేయాల్సిందంతా చేస్తుంది కూడా! నిజం చెప్పాలంటే రెండేళ్లక్రితం కేసీఆర్ మీద ప్రజల్లో వున్న వ్యతిరేకత ఇప్పుడు కచ్చితంగా తగ్గింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది రేవంత్ ఛరిష్మాకంటే, కేసీఆర్‌మీద వున్న వ్యతిరేకతే ప్రధాన కారణం! అందువల్ల ఈ వ్యతిరేకత తీవ్రత తగ్గిందంటే కాంగ్రెస్‌కు ఇబ్బందులు ఖాయం! తనమీద వ్యతిరేకత క్రమంగా తగ్గుతున్నదన్న సంగతినిపసిగట్టడం వల్లనే విచారణ అనంతరం మీడియాతో మాట్లాడిన కేసీఆర్‌లో ఆత్మవిశ్వాసం తొణికిసలాడింది. ఆయన తన పూర్వశైలిని ప్రదర్శించడమే ఇందుకు తార్కాణం. ఇదే సమయంలో తన ప్రభుత్వంపై గతంలో వచ్చిన అపోహలను తొలగించడానికి ఆయన ప్రయత్నించారు. తనపై తీ వ్ర ప్రతికూలత వున్నప్పుడు ఏం చెప్పినా, కేవలం సమర్థించుకోవడానికి, తప్పు కప్పిపుచ్చుకోవ డానికి చెప్పారంటారు. కానీ పార్టీ ఓటమి తర్వాత కేసీఆర్ ఇప్పటివరకు ఇంతటి వివరణాత్మక మీడియా సమావేశం ఎప్పుడూ పెట్టలేదు.

పరిశీలిస్తే కేటీఆర్, హరీష్‌రావు లేదా మరే ఇతర బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌ను టార్గెట్ చేసేదానికంటే, కేవలం రేవంత్‌పైనే తమ దృష్టినంతా కేంద్రీకరిస్తున్నారు. రేవంత్ కూడా కేసీఆర్ ఇ మేజ్‌ను ప్రజల మనోఫలకాలనుంచి తొలగించడానికి శతథా ప్రయత్నిస్తున్నా సాధ్యం కావడంలే దు. ఎందుకంటే తెలంగాణ ప్రజల్లో భావోద్వేగం ఎక్కువ. అంతేకాని ఆంధ్రలో మాదిరిగా అవసరాన్ని బట్టి అభిప్రాయాన్ని మార్చుకోవడం వుండదు. ఇప్పటివరకు నడిచిన ప్రతికూల కాలంలో తగ్గివున్న కేసీఆర్ ఇప్పుడు సమయ సానుకూలతను పసిగట్టి దీన్ని పూర్తిస్థాయికి తీసుకెళ్లడానికి సమావేశాలతో కూడిన ఒక కార్యాచరణను ప్రకటించారు. మారిన పరిస్థితుల్లో తెలంగాణలో ఇప్పుడు బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ అనేదానికంటే, కేసీఆర్ వర్సెస్ రేవంత్ అనడం సముచితంగా వుంటుంది. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న రాజకీయ పరిణామాలు కాంగ్రెస్ సీనియర్ నేతలను క్రమంగా తెరవెనక్కు నెట్టేస్తున్నాయి. రేవంత్ "కాంతి"లో వీరు వెలగాల్సిందే తప్ప, స్వయం ప్రకాశం లేదు! అయితే రేవంత్ మాత్రం కేసీఆర్‌పై విమర్శల దాడులు ముమ్మరం చేశారు. తనను తాను ఒక బాధితుడిగా చెప్పుకోవడానికి కేసీఆర్ ప్రయత్నించకుండా,ఓటమిని అంగీకరించి, విచారణను ఎదుర్కొనాలని రేవంత్ కోరుతున్నారు. మరిప్పటివరకు జరిగింది విచారణే కదా! కానీ కేసీఆర్‌పై విచారణ జరపడం అదీ మున్సిపల్ ఎన్నికలు మరో పదిరోజులున్న తరుణంలో చేస్తున్న ఈ తంతంగం కాంగ్రెస్‌కు ఎంతమాత్రం శ్రేయస్కరం కాదు. అసలిప్పుడు కాంగ్రెస్ కనుమరుగై, రేవంత్ మాత్రమే కనిపిస్తున్నారు. ఆయనకు అండగా పచ్చమీడియా మరింత బహిరం గంగా నిలబడటాన్ని కేసీఆర్ కచ్చితంగా తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టేందుకు ఉపయో గించుకోవడం ఖాయం.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో, తెలంగాణ ఆవిర్భావం దుస్సాధ్యమన్న అభిప్రాయం బలంగా వున్న కాలంలోనే కేసీఆర్, చిమ్మ చీకటిలో ఎవరూ తోడురాని స్థితిలో ఒంటరిగా గుడ్డి లాంతరు చేతబూని ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిన నాయకత్వ పటిమ ఆయనది.అంతటి కఠిన పరిస్థితులను ఎదుర్కొన్న అపార అనుభవం ముందు ప్రస్తుత ప్రతికూలతను ఆయన అంతపెద్ద ఇబ్బందిగా పరిగణించబోరు. కాకపోతే ఇప్పటివరకు తనపట్ల ప్రజల్లో వున్న వ్యతిరేకత తీవ్రత తగ్గేవరకు వేచివుండి, ఇప్పుడు తన వాదనను స్పష్టంగా వినిపించే అవకాశం వచ్చిందన్న భావన ఆయన నిన్న మీడియాతో మాట్లాడిన మాటల తీరులో వెల్లడైంది.

ఇదే సమయంలో రేవంత్ చేసే ప్రతి విమర్శను సమర్థవంతంగా ఎదుర్కొనడంలో కేటీఆర్, హరీష్‌రావులు చూపుతున్న చురుకుదనం మరింత పదును సంతరించుకోవడం గమనార్హం. ఇదిలా వుండగా టెలిఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ఇప్పటికే నలుగురు పోలీసు అధికార్లను అరెస్ట్‌చేసిన నేపథ్యంలో, వారిచ్చిన సమాచారం ఆధారంగా రాబోయే కాలంలో కేసీఆర్ లేదా కేటీఆర్‌లను అరెస్ట్ చేయడానికి నిర్ణయిస్తే, రాష్ట్రంలో పెద్దఎత్తున రాజ్యాంగ సంక్షోభం ఏర్పడే అవకాశంలేకపోలేదు. అయితే మరో పదిరోజుల్లో జరగబోతున్న మున్సిపల్ ఎన్నికల్లో ఈ సిట్ విచారణనుకాంగ్రెస్, బీఆర్ఎస్‌లు తమకు అనుకూలంగా మలచుకోవడానికి తీవ్రంగా యత్నిస్తున్నాయి. కేసీఆర్‌ను దోషిగా నిలబెట్టడానికి రేవంత్‌కు ఆంధ్ర మీడియా అండగా నిలబడిన నేపథ్యంలో, తెలంగాణ సాధించడానికి చావునోట్లో తలబెట్టిన తనను రాజకీయంగా వేధింపులకు గురిచేస్తున్నారన్నఅంశాన్ని, జలవివాదాలపై రేవంత్ ఆంధ్రకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న సంగతిని కేసీఆర్ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి సెంటిమెంట్‌ను ఎగదోసే అవకాశాలే అధికం. ఈ పరస్పర రాజకీయ చదరంగంలో ఒకవేళ బీఆర్ఎస్ ఆధిపత్యం సాధించి ఎక్కువ మున్సిపల్ స్థానాలను చేజి క్కించుకుంటే, రేవంత్‌కు కష్టాలు తప్పవు. బీఆర్ఎస్ పుంజుకోకపోయినా, గతం కంటే పట్టుకో ల్పోయినా, కేసీఆర్ లేదా కేటీఆర్ అరెస్ట్‌లు తప్పవనుకోవాలి. ఆవిధంగా ప్రత్యర్థి బలహీనంగా వున్నప్పుడే నిర్వీర్యం చేయాలన్న 'చంద్రబాబు' వ్యూహాన్ని రేవంత్ అమలు చేయవచ్చు. ఈ రెండు అంశాల్లో ఏది జరిగినా ఇప్పటివరకు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను విమర్శిస్తున్న బీజేపీ తానే ప్రత్యామ్నాయ ప్రతిపక్షమన్న బ్రాండ్‌ను ఏర్పరచుకోవడానికి తప్పక ప్రయత్నిస్తుంది.ఇప్పుడు మున్సిప ల్ ఎన్నికలు రేవంత్ సుస్థిరతకు, కేసీఆర్ తిరిగి తన స్థానాన్ని నిలుపుకునేందుకు జరిపే పోరాటానికి ఒక గీటురాయిగా పరిగణించాల్సి వస్తున్నది. ఒకరకంగా రాజకీయంగా ఇది "చావో-రేవో"అనే పరిస్థితి రేవంత్, కేసీఆర్‌లకు ఏర్పడగా, మిగిలిన కాంగ్రెస్ సీనియర్ నేతలకు స్వయం ప్రకాశంలేని ఈ పదవుల్లో కొనసాగినా లేక ప్రతిపక్షంలో వున్నా వుండేది, పోయేది ఏమీ లేదు.




## "నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్ళు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను వింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "21వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999




# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

గురువారం 5-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 264 రూ॥ 6.00



## న్యాయవాదులకు ఆహ్వానం

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలో 21 సంవత్సరాల అనుభవం కలిగిన "నేటిధాత్రి" పత్రికలో "లీగల్ టీం" లో చేరడానికి జిల్లాల వారీగా ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన ఆశావాహులైన న్యాయవాదులకు ఆహ్వానం.

ఆసక్తి కలిగిన న్యాయవాదులు బయోడేటాను కింది నెంబర్లకు వాట్సప్ ద్వారా పంపించగలరు.

"నేటిధాత్రి" కార్యాలయము. రోడ్ నెం. 3, బంజరహిల్స్,హైదరాబాద్

9908658888, 9989138678, 6281849354




# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి

## సన్నబియ్యం తీసుకున్న వారంత ఓటేయాలి

## మున్సిపల్ ఎన్నికల తరవాత రైతుభరోసా

- రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం
- తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్
- తెలంగాణ తల్లి మన సోనియమ్మ
- మిర్యాలగూడ ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి

మిర్యాలగూడ, నేటిధాత్రి:

రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదు.. విజయాన్ని అడ్డుకోలేరని అన్నారు. మిర్యాలగూడ మండలం గూడూరులో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన – ప్రజా విజయోత్సవ' సభలో సీఎం ప్రసంగించారు. రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్ల పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి. ప్రస్తుతం రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నాం. సన్న బియ్యం వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్‌కే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందుంది. మిర్యాలగూడ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ బీఫాం మీద పోటీ చేస్తున్న ఆడబిడ్డలకు కూడా ఆర్టీసీలో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించాం. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా వివక్ష చూపలేదు. రైతు రుణమాఫీ కింద 25.35 లక్షల మందికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశాం. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. రైతు భరోసా కింద రూ.6వేల చొప్పున రూ.9వేల కోట్లు ఇచ్చాం. మున్సిపల్ ఎన్నికలు ముగిశాక రైతు భరోసా నిధులు జమ చేస్తాం. దేశంలో అత్యధికంగా రైతుల కోసం రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశాం. ఏప్రిల్‌లో కొత్త బ్జడెట్‌లో లక్షలాది ఇళ్లు పేదలకు ఇస్తాం. పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత తీసుకుంటాం. నల్గొండ జిల్లాపై కోపంతో ఎస్ఎల్‌బీసీని పక్కనపెట్టారు. ఎస్ఎల్‌బీసీ ఆగిపోతే మామ, అల్లుళ్లు దావతు చేసుకున్నారు. నల్గొండ ప్రజలు ఫ్లోరైడ్ నీళ్లు తాగడానికి కారణం బీఆర్ఎస్. రెండేళ్లలో పూర్తి చేసే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ పనులు చేపట్టాం. కేసీఆర్‌కు పోలీసులు నోటీసు ఇస్తే.. తెలంగాణ జాతికి ఇచ్చినట్టు చెబుతున్నారని సీఎం విమర్శించారు. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలను మార్చి, అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని సీఎం విమర్శించారు. సన్నబియ్యం పొందుతున్న లబ్దిదారులంతా కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతు భరోసా అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు పథకం నిజంగా వరంగా మారిందని, ఆర్టీసీ బస్సుల్లో టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న మహిళలు కాంగ్రెస్‌కు ఓటేస్తే.. బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతు అవుతుంది అంటూ వ్యాఖ్యానించారు. అలాగే ఇతర నాయకులకు కూడా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందుతుందని, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి వివక్ష లేదని స్పష్టం చేశారు. 10 ఏళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్‌కు పేదవాళ్లకు ఇళ్లు ఇవ్వాలనే ఆలోచన రాలేదని సీఎం విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం డిమాండ్ ఉందని, రాబోయే బడ్జెట్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భారీగా నిధులు కేటాయించి పేదల ఆత్మగౌరవాన్ని కాపాడతామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం నల్లగొండ జిల్లా ప్రజలపై కోపంతో ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ప్రమాదంలో 8 మంది మృతి చెందితే మామ? అల్లుళ్లు సంబరాలు చేసుకున్నారని ఇంట్రెస్టింగ్ వ్యాఖ్యలు చేశారు. గంజి గతి లేని నాయకులు బెంజ్ కార్లు కొనుగోలు చేశారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో మిగితా నేతలు డబ్బులు ఇస్తే తీసుకోండి, కానీ ఓటు మాత్రం కాంగ్రెస్‌కే వేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిందని సీఎం ఆరోపిస్తూ.. జాతిపిత ఎవరన్న ప్రశ్నకు సమాధానంగా, తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్‌నే జాతిపిత అని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీనే తెలంగాణ తల్లి అని స్పష్టం చేశారు. రెండేళ్లలో జరిగిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయాలని సీఎం పిలుపునిచ్చారు. మరో ఎనిమిదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేస్తూ, 'కాంగ్రెస్ గెలిస్తే పేదవారు గెలుస్తారు' అని సీఎం అన్నారు.



## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు క్లీన్ చిట్

- పార్టీ మారిన దాఖలాలు లేవన్న స్పీకర్
- స్పీకర్ తీర్పును స్వాగతించిన సంజయ్
- తాను బీఆర్ఎస్ ఎమ్మెల్యేగానే ఉన్నాని వెల్లడి

హైదరాబాద్, నేటిధాత్రి:

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ క్లీన్‌చిట్ ఇచ్చారు. సంజయ్ పార్టీ మారినట్లు ఆధారాలు లేవని,


## సంజయ్ ఇకనైనా బుద్ధిగా ఉండు

- కాంగ్రెస్ రాజకీయాలను వదులుకో
- ఎమ్మెల్యేకు జీవన్ రెడ్డి చురకలు



జగిత్యాల, నేటిధాత్రి:

స్పీకర్ తీర్పుతో అయినా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఇక కాంగ్రెస్ జోలికి రాకుంటే మంచిదని జగిత్యాల



## స్పీకర్ తీరు రాజ్యాంగానికే గొడ్డలి పెట్టు

- కళ్లముందు కనిపిస్తున్నా సాక్ష్యాలు లేవంటే ఎలా
- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు క్లీన్‌చిట్‌పై కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్, నేటిధాత్రి:

ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను స్పీకర్ వరుసగా కొట్టివేస్తున్న తీరు రాజ్యాంగానికే గొడ్డలిపెట్టని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రే స్వయంగా

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ



ఖమ్మం, నేటిధాత్రి:

తెలంగాణ లో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఇప్పటికే 4.5 లక్షల ఇళ్లు మంజూరు చేయగా, రెండో జాబితా పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ కీలక ప్రకటన చేశారు. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ.. త్వరలో రెండో విడత లబ్దిదారుల జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన వారందరికీ ఈ విడతలో ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. రాజకీయాలను పక్కనపెట్టి పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు.ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఖాళీ స్థలం ఉండి ఇల్లు నిర్మించే పేదలకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోంది. మొత్తం 4 విడతల్లో లబ్దిదారుల ఖాతాల్లో ఆ మొత్తం నిధులు జమ చేస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో పేదలు ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టారు. మరికొన్ని చోట్ల ఇళ్ల నిర్మాణాలు సైతం పూర్తయ్యాయి.

## తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట

- సినీ పరిశ్రమ కేంద్రంగా హైదరాబాద్
- అన్ని భాషల వారు తరలివచ్చినా ప్రోత్సాహం
- ఉగాది రోజు గద్దర్ అవార్డుల ప్రదానం
- మీడియాతో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలుగు సినీ పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో గద్దర్ అవార్డుల జ్యూరీ సభ్యులతో డిప్యూటీ సీఎం కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌ను ఫిల్మ్ ఇండస్ట్రీకి కేంద్రంగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అన్ని భాషల సినీ పరిశ్రమలు ఇక్కడికి విస్తరించేలా అనుకూల వాతావరణం కల్పిస్తామన్నారు. దీని ద్వారా సినీ రంగంలో యువత, టెక్నీషియన్లకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని వెల్లడించారు. కళల ద్వారా సమాజానికి తన జీవితాన్ని అర్పించిన మహానుభావుడు ప్రజా గాయకుడు గద్దర్ అని అన్నారు. అందుకే గద్దర్ పేరు మీద సినిమా అవార్డులను ప్రారంభించి సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకత ఆధారంగానే అవార్డులు ఇవ్వాలని జ్యూరీ సభ్యులకు సూచించారు. ఉగాది రోజు మార్చి 19న ఘనంగా అవార్డుల పంపిణీ జరగనుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కాగా, ఫిబ్రవరి 6 నుంచి గద్దర్ అవార్డుల స్క్రీనింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. దేశవ్యాప్తంగా ఫిలిం ఇండస్ట్రీకి హైదరాబాదును కేంద్రంగా చేయాలన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. బాంబే, కలకత్తా, చెన్నై వంటి పట్టణాల్లో సినీ ఇండస్ట్రీ పెరగడానికి అంతగా అవకాశాలు లేవు, కానీ దేశంలో ఉన్న అన్ని భాషల ఇండస్ట్రీలను హైదరాబాద్‌లో విస్తరించడానికి సానుకూల అంశాలు అనేకం ఉన్నాయని తెలిపారు. సకల భాషల సినీ ఇండస్ట్రీ, హైదరాబాద్‌కు తరలి వస్తే రాష్ట్ర యువతకు, టెక్నీషియన్లు, రైటర్లు, డైరెక్టర్లకు ఉపాధి లభిస్తుంది. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన బ్లూ ప్రింట్ ప్రభుత్వం తయారు చేస్తుందని చెప్పారు.సమాజం కోసం కళల ద్వారా తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు గద్దర్ అని డిప్యూటీ సీఎం కొనియాడారు. తెలంగాణ అంటే కళలు, విప్లవం, ప్రశ్నించడం, సున్నిత మనసుతో, ప్రేమానురాగాలతో కూడినదని, తెలంగాణ కళలు, సంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి గద్దర్ అని పేర్కొన్నారు గద్దర్ అవార్డుకు ఎంపిక చేసే సినిమాలో కమర్షియల్ అంశంతో పాటు సామాజిక సందేశం తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్త తీసుకుంటే రాబోయే రోజుల్లో సమాజంలో మంచి సినిమాలను ప్రోత్సహించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.




ఈనెల 6 నుంచి గద్దర్ సినిమా అవార్డుల స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని, 19న ఉగాది పండుగ రోజు గద్దర్ అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆమె ఆశయానికి అడ్డుగా పేదరికం

## పేదరికంలో నలుగుతున్న కుటుంబం.. నర్సింగ్ కావాలన్నదే ఆమె లక్ష్యం

## నర్సింగ్ సీటు సాధించిన విద్యార్థిని దాతల కోసం ఎదురుచూపు




సీట్ అలాట్మెంట్ కాఫీ ఫైల్ ఫోటో

హన్మకొండ: నేటిధాత్రి:

రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబం.. చదువుకోవాలనే బలమైన కోరిక.. ఆ పట్టుదలే ఆమెను నేడు నర్సింగ్ కళాశాల గడప తొక్కేలా చేసింది. ఆర్థిక ఇబ్బందులు వెన్నాడినా, వెనకడుగు వేయకుండా కష్టపడి చదివి, ప్రతిష్టాత్మకమైన నర్సింగ్ కోర్సులో సీటు సాధించి అందరి ప్రశంసలు అందుకుంటోంది ఈ విద్యార్థిని పేరు కావ్యార్చన గ్రామం హన్మకొండ మండలం, జిల్లా హన్మకొండ నివాసం.

**కల నిజమయ్యే వేళ.. కలవరపెడుతున్న ఫీజు!**

నర్సుగా సేవ చేయాలనే లక్ష్యంతో ఉన్న ఈ విద్యార్థినికి సీటు




కాలేజ్ రిజిస్ట్రేషన్ రిసిప్ట్ ఫైల్ ఫోటో

అయితే వచ్చింది కానీ, కళాశాల ఫీజులు, ఇతర ఖర్చులు ఆ కుటుంబానికి భారంగా మారాయి.తల్లి అనారోగ్యంతో ఉండి కూడ కష్టపడే సంపాదన కేవలం పూట గడవడానికే సరిపోతుండటంతో, ఇంత పెద్ద మొత్తంలో ఫీజు కట్టడం వారి వల్ల కావడం లేదు.

చదువుకోవాలనే ఆశ ఉంది, దేశానికి సేవ చేయాలనే లక్ష్యం ఉంది.. కానీ చేతిలో చిల్లిగవ్వ లేదు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి చిన్న సహాయం చేస్తే, నా జీవితం మారిపోతుంది" అని ఆ విద్యార్థిని ఆవేదన వ్యక్తం చేస్తోంది.

**మన వంతు సహాయం చేద్దాం**

ఒక ఆడపిల్ల చదువు ఆ కుటుంబానికే కాదు, సమాజానికి వెలుగు. ఈమె లక్ష్యాన్ని చేరుకోవడానికి మనం ఇచ్చే చిన్న విరాళం ఎంతో దోహదపడుతుంది.

అవసరమైన సహాయం: కళాశాల ఫీజు, హాస్టల్ ఖర్చులు, పుస్తకాలు.

ఆసక్తి ఉన్న దాతలు నేరుగా విద్యార్థినిని లేదా కళాశాల యాజమాన్యాన్ని సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చు.

చదువుకోవాలనే తపన ఉన్న ఒక ప్రతిభావంతురాలైన విద్యార్థిని భవిష్యత్తును కాపాడుకోవడానికి దాతలు, స్వచ్ఛంద సంస్థలు పెద్ద మనసుతో ముందుకు రావాలని కోరుతున్నారు.



**విద్యార్థిని వివరాలు**

విద్యార్థిని పేరు: బి.కావ్యార్చన

కళాశాల పేరు: రోహిణి కాలేజ్ హనుమకొండ.

గ్రామం: హనుమకొండ

ఫోన్:9494217148

## పవన్ ఆంధ్రాలో రాజకీయాలు చూసుకో

- తెలంగాణను అవమానించిన నీకు ఇక్కడేం పని
- టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యలు



హైదరాబాద్, నేటిధాత్రి:

పవన్ ఒక ఆంధ్ర నాయకుడని, ఆయన తెలంగాణ వ్యతిరేకి అని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.ఈ మేరకు పవన్ కల్యాణ్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ తన రాజకీయాలను ఆంధ్రాలోనే చేసుకోవాలని, తెలంగాణలో ఆయన ప్రచారం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతుగా పవన్ కల్యాణ్ ప్రచారం చేస్తారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో మహేశ్ గౌడ్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారు. బీజేపీ నేతలు పవన్ కల్యాణ్‌ను భిక్షాం దేహీ అని అడిగారు' అని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారని, అలాంటి వ్యక్తి మాటలు విని ఇక్కడి ప్రజలు ఓట్లు వేయరని అన్నారు. ఆయన మాటలను ఎవరూ విశ్వసించరని, ఆయన ప్రభావం తెలంగాణ రాజకీయాలపై శూన్యమని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.గతంలో తెలంగాణ రాష్ట్రం గురించి, తెలంగాణ వ్యక్తుల గురించి, భాష, సంస్కృతి గురించి దారుణంగా మాట్లాడారని మండిపడ్డారు. అందుకే పవన్ ను దిష్టి కల్యాణ్ అని అంటామని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణ ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోరుకుంటున్నారుని.. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సంక్షేమం, అభివృద్ధి ఇస్తుందని అన్నారు. అందుకే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతానికిపైగా మున్సిపాలిటీలు కాంగ్రెస్ గెలుచుకునే అవకాశం ఉందన్నారు. ఆ భయంతో పవన్ కల్యాణ్ లాంటి సినీ తారలను బీజేపీ నాయకులు అడుక్కునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. తెలంగాణలో పవన్ కల్యాణ్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని.. ఆంధ్రాలో రాజకీయాలు చేసుకుంటే మంచిదని పీసీసీ చీఫ్ సూచించారు.

# గాంధీభవన్‌లోనే ఫిరాయింపు ఎమ్మెల్యేల సంసారం



●స్పీకర్ తీర్పుతో ప్రజాస్వామ్యానికి మచ్చ
●సిరిసిల్లలో కాంగ్రెస్, బీఆరెస్‌లపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్

సిరిసిల్ల, నేటిధాత్రి :
ఫిరాయింపుల విషయంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యభిచారం చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు ఆధారాల్లేవంటూ శాసనసభ స్పీకర్ తీర్పు ఇవ్వడం దుర్మార్గమని విమర్శించారు.
"స్పీకర్ సార్... మీరు నిజాయితీపరులు. కానీ కాంగ్రెస్ ఒత్తిడికి లోనవుతున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు గాంధీభవన్‌లోనే సంసారం చేస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ ఆఫీసుల్లో మీటింగులు పెడుతున్నారు. వాళ్ల చేతికే బి.ఫాంలు ఇస్తున్నారు. కళ్లముందే జరుగుతున్నా ఆధారాల్లేవంటూ కేసులు కొట్టివేయడం ప్రజాస్వామ్యానికి అవమానం" అని మండిపడ్డారు.
ఫిరాయింపులపై ఇలాంటి తీర్పులతో ప్రజాస్వామ్యం అపహాస్యమవుతోందన్నారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిపై మచ్చ తెచ్చుకోవద్దని హితవు పలికారు.

## "ఫిరాయింపు ఎమ్మెల్యేలను నిలదీయండి"

ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ కీలక పిలుపునిచ్చారు.
"మీ వద్దకు ఓట్లు అడగడానికి వచ్చే ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో అడగండి. ఏ పార్టీకి ఓటేయమంటున్నారో నిలదీయండి. ఒక పార్టీ టికెట్‌తో గెలిచి ఇంకో పార్టీ కోసం ఎందుకు పనిచేస్తున్నారో ప్రశ్నించండి" అన్నారు.

## సిరిసిల్ల అభివృద్ధిపై తీవ్ర విమర్శలు

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిరిసిల్ల అంబేద్కర్ సర్కిల్‌లో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో బండి సంజయ్ పాల్గొన్నారు.
భారీ సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తల జోష్‌తో సిరిసిల్లలో ఎన్నికల వాతావరణం హోరెత్తింది.
"కేసీఆర్ కొడుకు కేటీఆర్ భయపడి సిరిసిల్లలో ఓటుకు రూ.10 వేలు ఇస్తున్నాడట. ఆ డబ్బులు మనవే. తీసుకోండి... కానీ ఓటు మాత్రం కమలం పువ్వుకు వేయండి" అంటూ ప్రజలను ఉద్దేశించారు.
కేంద్రం నుంచి వచ్చిన నిధులను దారి మళ్లించి సిరిసిల్లను వరదల్లో ముంచారని ఆరోపించారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో సిరిసిల్లకు ఒక్క రూపాయి అభివృద్ధి లేదన్నారు. మురికి కాలువలు, రోడ్లు, ట్రాఫిక్ సమస్యలపై ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

## "కాంగ్రెస్‌కు నయాపైసా లేదు"

"కాంగ్రెస్ దగ్గర నయాపైసా లేదని సీఎం రేవంత్ రెడ్డే చెప్పాడు. మరి అభివృద్ధి ఎలా చేస్తారు? ఆరు గ్యారంటీలు అమలు చేయలేక మళ్లీ మోసపూరిత హామీలతో వస్తున్నారు" అని ధ్వజమెత్తారు.

## "బీజేపీ రాజకీయ వ్యభిచారం చేయదు"



బీజేపీ ఇతర పార్టీల ఎమ్మెల్యేలను రాజీనామా లేకుండా చేర్చుకోదని స్పష్టం చేశారు. "ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసిన తర్వాతే బీజేపీలోకి వచ్చారు" అని గుర్తు చేశారు.

## కమలం పువ్వుకు ఓటేయాలని పిలుపు

"పైసలు మావి... ప్రగతి మాది... సోకులు వాళ్లవి... కమీషన్లు వాళ్లవి. అట్లాంటి పార్టీలకు మళ్లీ ఓటేస్తారా? ఆలోచించండి" అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు.
సిరిసిల్ల మున్సిపాలిటీని బీజేపీకి అప్పగిస్తే కేంద్రం నుంచి భారీ నిధులు తీసుకొస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారని చెప్పారు.
కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు

# జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు క్లీన్ చిట్



●పార్టీ మారిన దాఖలాలు లేవన్న స్పీకర్
●స్పీకర్ తీర్పును స్వాగతించిన సంజయ్
●తాను బీఆర్ఎస్ ఎమ్మెల్యేగానే ఉన్నాని వెల్లడి

హైదరాబాద్, నేటిధాత్రి:
జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ క్లీన్‌చిట్ ఇచ్చారు. సంజయ్ పార్టీ మారినట్లు ఆధారాలు లేవని, ఆయన్ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేగానే పరిగణిస్తున్నామని స్పీకర్ తీర్పు ఇచ్చారు. దీనికి సంబంధించిన గెజిట్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. సంజయ్‌పై అనర్హత కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఇక, పార్టీ ఫిరాయిపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న పది మంది ఎమ్మెల్యేలలో ఇప్పటికే ఏడుగురికి స్పీకర్ క్లీన్‌చిట్ ఇచ్చిన విషయం తెలిసిందే. సంజయ్ సహా ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్లను కొట్టివేసిన స్పీకర్.. కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై దాఖలైన పిటిషన్ల విచారణను ఫిబ్రవరి 19కి వాయిదా వేశారు. తాజాగా జగిత్యాల ఎమ్మెల్యేకు కూడా క్లిన్ చిట్ ఇచ్చేశారు స్పీకర్. స్పీకర్ ఇచ్చిన తీర్పుపై జగిత్యాల ఎమ్మెల్యే స్పందిస్తూ... 'నేను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేనే. బీఆర్ఎస్ పార్టీలోనే గెలిచా. బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అని అఫిడవిట్ ఇచ్చా. అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ బిల్లులు ప్రవేశపెట్టి, విప్ జారీ చేస్తే నేను మద్దతు ఇస్తా. నేనెప్పుడూ బీఆర్ఎస్ పార్టీని, అధిష్టానాన్ని విమర్శించలేదు. స్థానిక బీఆర్ఎస్ నాయకత్వం నాకు దూరంగా ఉంది. నాది ఎలక్షన్ కోసం కాదు.. అభివృద్ధి కోసం ఆరాటం. జగిత్యాల అభివృద్ధి కోసం సీఎం, ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నా' అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. నా జీతం నుంచి నెలకు రూ. 5 వేలు బీఆర్ఎస్ పార్టీకి కట్ అవుతున్నాయి. నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అని అఫిడవిట్ ఇచ్చానని సంజయ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ బీఆర్ఎస్‌లోనే ఉన్నానని కడియం శ్రీహరి చెప్పడం హాస్యాస్పదమని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ వ్యాఖ్యానించారు. కడియం నీతులు చెప్పడం ఆపు. నువ్వు కాంగ్రెస్‌లో చేరావని స్పీకర్ ముందు అంగీకరించు. ఢిల్లీ వెళ్లి రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొని ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. కాలయాపన చేసి అనర్హత నుంచి కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఆధారాలు లేవని ఎనిమిది మందికి స్పీకర్ క్లీన్‌చిట్ ఇచ్చారు' అని వివేకానంద తెలిపారు.

# సంజయ్ ఇకనైనా బుద్దిగా ఉండు

●కాంగ్రెస్ రాజకీయాలను వదులుకో ●ఎమ్మెల్యేకు జీవన్ రెడ్డి చురకలు



జగిత్యాల, నేటిధాత్రి:
స్పీకర్ తీర్పుతో అయినా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఇక కాంగ్రెస్ జోలికి రాకుంటే మంచిదని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్యే సంజయ్ అనర్హత పిటిషన్‌పై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు జీవన్ రెడ్డి వెల్లడించారు. బుధవారం నాడు జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. 'ఎమ్మెల్యే సంజయ్ అనర్హత పిటిషన్‌పై శాసనసభ స్పీకర్ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నా. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నా అని సంజయ్ చెప్పడాన్ని స్వాగతిస్తున్నా. సంజయ్ నీకు దొంగ బుద్ది ఎందుకు?. స్పీకర్ తీర్పుతో పద్ధతిగా ఉండు. నా కాంగ్రెస్ పార్టీలో చిచ్చుపెట్టకు. నీ బీఆర్ఎస్ పార్టీలో నువ్వు కరెక్ట్‌గా ఉండు. నా పార్టీ అంతర్గత విషయాల్లో ఎందుకు వేలు పెడుతున్నావు?. అభివృద్ధి అంటే పక్కింట్లోకి కన్ను వేయడమా?. గడిచిన రెండు ఏళ్లలో సీఎం రేవంత్‌తో ఉండి నువ్వు చేసిన అభివృద్ధి ఏంటీ చెప్పు.. సంజయ్?' అని మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. మరోవైపు ఏడాదిన్నర కాలంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మధ్య విభేదాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన సంజయ్‌కు పార్టీలో ప్రాధాన్యం ఇవ్వడంపై జీవన్ రెడ్డి గతంలోనూ ఘాటుగా విమర్శించారు. తాజాగా మున్సిపల్ ఎన్నికల వేళ టికెట్ల అంశంతో ఆ విభేదాలు మరింత ముదిరినట్లు తెలుస్తోంది. జగిత్యాల మున్సిపాలిటీలో మొత్తం 50 వార్డులు ఉండగా.. 29 టికెట్లు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికి, 21 టికెట్లు జీవన్ రెడ్డి వర్గానికి పార్టీ అధిష్ఠానం కేటాయించినట్లు సమాచారం. ఈ అంశం జీవన్ రెడ్డి వర్గంలో మరింత అసంతృప్తిని పెంచిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# మహిళా న్యాయవాది దారుణ హత్య





● పొలం వద్దే మెడ కోసి చంపిన సోదరుడు
● ఆస్తి గొడవలు ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి
● రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలో కలకలం
●ఎస్ ఐ, ఎమ్మార్వో లను సస్పెండ్ చెయ్యాలి
● హత్యను నిరసిస్తూ రోడ్డుపై న్యాయవాదులు ధర్నా..



చేవెళ్ల, నేటిధాత్రి:
ఆస్తి గొడవలు ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి. కంటికి రెప్పలా కాపాడాల్సిన అన్నే కనికరం లేకుండా సొంత చెల్లెలిని కత్తితో నరికి చంపిన ఘోర ఘటన రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలో కలకలం రేపింది.
కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన స్వప్నకుమారి( 34) చేవెళ్ల కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు. గత కొంతకాలంగా ఆమెకు, ఆమె సోదరుడు రాజుకి మధ్య ఆస్తి విషయమై వివాదాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో బుధవారం పొలం వద్ద ఆస్తి పంచాయితీ జరుగుతుండగా ఇద్దరి మధ్య మాటామాటా పెరిగింది. ఆగ్రహంతో ఊగిపోయిన సోదరుడు రాజు వెంట తెచ్చుకున్న కత్తితో స్వప్న మెడపై దాడి చేశాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. స్థానికుల సమాచారంతో మొయినాబాద్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ కలహాలే ఈ హత్యకు ప్రధాన కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు.

## పోలీసుస్టేషన్ ముందు చేవెళ్ల కోర్టు న్యావాదుల ధర్నా..

తోటి న్యాయవాది హత్యకు గురవ్వడంతో చేవెళ్ల కోర్టు న్యాయవాదులు విధులు బైకాట్ చేశారు. ఘటనపై న్యాయవాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయవాదులకే భద్రత లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏంటని న్యాయవాదులు ప్రశ్నించారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మొయినాబాద్ పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు దిగారు. అనంతరం హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలపడంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. న్యాయవాదులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

## ఎస్ ఐ, ఎమ్మార్వో లను సస్పెండ్ చెయ్యాలి.



బుధవారం కేతిరెడ్డిపల్లిలో న్యాయవాది స్వప్న హత్యకు ఆస్థి వివాదమే కారణం కారణమయ్యింది. ఈ హత్యకు మొయినాబాద్ ఎమ్మార్వో, పోలీసులు కారణమని చేవెళ్ల కోర్టు న్యాయవాదులు ఆరోపించారు. వారిని వెంటనే సస్పెండ్ చేయాలని రోడ్డుపై బైఠాయించి డిమాండ్ చేశారు.
రెవెన్యూ అధికారులు భూ సమస్యలు, ఆస్తి వివాదాలపై అలసత్వం వహిస్తున్నారని, ప్రతి చిన్న సమస్యను కాలయాపన చేస్తున్నారని, భూ హత్యలకు రెవెన్యూ అధికారుల అలసత్వమే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన సమయంలో త్వరితగతిన సమస్యను పరిష్కరించి ఉంటే ఈరోజు ఒక నిండు ప్రాణం బలి కాకపోయుండేనని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం న్యాయవాదులకు రక్షణ కల్పించాలని అన్నారు.

# హిందూ ద్రోహి పార్టీ వైసీపీ

●హిందుత్వం ఒక ధర్మం
●వైసిపి హయాంలో అనేక దుర్ఘటనలు
●విమర్శలతో కూడిన వీడియో విడుదల చేసిన నాగబాబు




అమరావతి, నేటిధాత్రి:
హిందూ ద్రోహి వైసీపీ అంటూ జనసేన సీనియర్ నేత, ఎమ్మెల్సీ నాగబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీపై ఫైర్ అవుతూ.. బుధవారం నాడు నాగబాబు ఓ వీడియో విడుదల చేశారు. ఆ వీడియోలో.. 'ఆది శంకరుల అద్వైతం. నేను పరమాత్మను నమ్ముతాను. హిందుత్వం అనేది ఒక ధర్మం. ఇది జియోగ్రాఫికల్ ఐడెంటిటీ. ఈ పుణ్య భూమిలో పుట్టిన ప్రతిఒక్కరూ హిందువే. నా ధర్మాన్ని గౌరవిస్తూ.. ఇతరులను కించపరచకుండా బతుకుతాను. అలానే అర్చకుల జీతభత్యాల గురించి నేను శాసనమండలిలో మాట్లాడాను' అని నాగబాబు తెలిపారు. అదే సమయంలో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన దారుణ ఘటనలను నాగబాబు ప్రస్తావించారు. '2020 సెప్టెంబర్ 6న అంతర్వేది రథం దగ్ధమైన రోజు. ఆనాటి వైసీపీ ప్రభుత్వం ఉద్యమాలకు తలొగ్గి కేసును సీబీఐకి అప్పగిస్తామని చెప్పింది. 2023లో ఆర్టీఐ కింద దరఖాస్తు చేస్తే.. అంతర్వేది కేసును అసలు తాము విచారణ చేయలేదని సీబీఐ వివరించింది. అంటే వైసీపీ నేతలు చేసిన ప్రకటనను అమలు చేయకుండా మోసం చేశారని తేలిపోయింది. మసి పూసి మారేడు కాయ చేయడంలో నిపుణులైన వైసీపీ నేతలు దీనిపై ఎందుకు మాట్లాడరు. అవతలి వారి వ్యక్తిగత జీవితాలపై వారికి ఉన్న ఆసక్తి.. హిందూ ఆలయాలపై ఎందుకు ఉంటుంది. రామతీర్థం రాముడు మనకు దైవం.. డిసెంబర్ 2020లో రాముడు తల నరికినా వైసీపీ ప్రభుత్వంలో చర్యలు లేవు. నామ్ కే వాస్తేగా కేసులు పెట్టి.. చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యంతో దోషులను శిక్షించలేదు. మీరు, మీ మంత్రులకు ఇతర వ్యక్తుల సినిమాలపై రివ్యూలు ఇచ్చే శ్రద్ధ రాముడిపై ఎందుకు ఉంటుంది' అని ఆయన అన్నారు. అయోధ్యలో రామమందిరం కల సాకారం అయితే.. చంద్రబాబు, పవన్ వెళ్లి పాలు పంచుకున్నారు. నేడు హిందువులపై ఎక్కడ లేని ప్రేమ వలక పోస్తున్న ఆ నాయకుడు అయోధ్యపై ఒక్క పోస్టు అయినా పెట్టారా?. వెళ్లలేక పోయినా కనీసం స్పందిస్తూ.. ప్రకటన అయినా విడుదల చేశారా?. పేదల నుంచి కోటీశ్వరుల వరకు అందరూ తిరుమల వెంకన్నను దర్శనం చేసుకోవాలని చూస్తారు. అటువంటి కొండపై వసతుల ఛార్జీలు ఇష్టం వచ్చినట్లు పెంచేశారు. ఇది సామాన్యులకు భగవంతుడిని దూరం చేయడం కాదా?. మాఫియా కోసం పేద ప్రజలను వెంకన్న స్వామికి అందకుండా చేస్తారా?. కూరగాయలు బేరమాడినట్లు సేవల పెంపులో వైసీపీ నేత సుబ్బారెడ్డి బేరం ఆడిన విధానం అందరూ చూశారు. తిరుమలపై నువ్వు చేసిన దోపిడీ అంతా ఇంతా కాదు.. టీటీడీ కామన్ గుడ్ ఫండ్ ఇచ్చే కంట్రిబ్యూషన్
రూ.2.50 కోట్లు ఉండేది.. రూ.50 కోట్లకు ఒకేసారి పెంచేశావు' అని నాగబాబు విమర్శించారు. తిరుపతిలోనే కాదు.. ఎక్కడ కొండ కనిపించినా గుండు కొట్టేయడమే మీకు అలవాటు. డిక్లరేషన్ ను గౌరవించడం మన సంప్రదాయం. అయినా బాధ్యత గురించి వైసీపీ నేతలకు చెప్పడం చెవిటోడి చెవిలో శంఖం ఊదినట్లే. పవన్ కల్యాణ్ తన సతీమణి, పిల్లలను తీసుకెళ్లినప్పుడు, అలానే మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం డిక్లరేషన్ ఇచ్చారు. అబ్దుల్ కలాం కంటే నువ్వు గొప్పోడివా.. నీ మంత్రి వచ్చి తిరుమల నీ అమ్మ మొగుడు కట్టాడా అంటాడా..?. అలా తలపొగరుతో మాట్లాడినందుకే 151 మధ్యలో 5 తీసేసి 11 సీట్లే ఇచ్చారు. అయినా నువ్వేమైనా మారావా.. డిక్లరేషన్ అడిగారని తిరుమల పర్యటన మానుకున్న చరిత్ర నీది. సెక్యులర్, రిలీజియస్ ప్లేస్‌లకు తేడా తెలియని వ్యక్తివి నువ్వు. తిరుమల కల్తీ ఉదంతంలో అబద్దాలు చెబుతున్నారు' అంటూ వైసీపీపై నాగబాబు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో జంగిల్ రాజ్యం నడుస్తోంది



● అంబటి, జోగి రమేష్ ఇళ్లపై దాడులే నిదర్శనం
● ఏడాదిన్నర కాలంగా ప్రజలను మభ్యపెడుతున్న బాబు
● తిరుమల నెయ్యిలో జంతువు కొవ్వు అంటూ దుష్ప్రచారం
● దేవుడంటే భయం, భక్తి లేకుండా రాజకీయాలు
● కులమతాలను రెచ్చగొట్టేలా ఫ్లెక్సీల ఏర్పాటు అభ్యంతరకరం
అంబటి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సిఎం జగన్

గుంటూరు, నేటిధాత్రి:
సీఎం చంద్రబాబు ఏడాదిన్నరగా కావాలనే ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమం చేపట్టారని సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మండిపడ్డారు. తిరుమల లడ్డు నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని రకరకాలుగా ప్రచారం చేశారని, చివరికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా అసత్య ప్రచారం చేశారని అసహనం వ్యక్తం చేశారు. దేవుడంటే ఏమాత్రం భయం, భక్తి లేకుండా రాజకీయాలు చేశారని ఫైర్ అయ్యారు. అంబటి రాంబాబు, జోగి రమేష్, విడదల రజని మీద దాడులు చేశారని.. వారు చేసిన తప్పేంటి? అని ప్రశ్నించారు. ఇదే ప్రభుత్వం ఎప్పుడూ ఉండదని, వచ్చే మూడేళ్లలో తమ ప్రభుత్వం వస్తుందని వైఎస్ జగన్ అన్నారు. టీడీపీ నేతల దాడిలో ధ్వంసమైన మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటికి వెళ్లి.. ఆయన కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించారు. వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ? 'రాష్ట్రంలో జంగిల్ రాజ్యం నడుస్తుంది. భయానక వాతావరణంలో పాలన జరుగుతుంది. అంబటి, జోగి రమేష్ ఇళ్లపై దాడులు చూస్తే జంజిల్ రాజ్యం ఏ స్తాయిలో ఉందో తెలుస్తుంది. అంబటి, జోగి, కాకాణిలు చేసిన తప్పేంటి?. ప్రశ్నిస్తున్నారని మా వాళ్ళపై దాడులు చేస్తున్నారు. సీఎం చంద్రబాబు కుట్ర పూరితంగా జంతువుల కొవ్వు అని తప్పుడు ప్రచారం చేసాడు. ఆవు, పంది, చేప కొవ్వు అంటూ ఉద్దేశ్య పూర్వకాలంగా దేవుడి ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేసారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ గారికి దేవుడంటే భయం భక్తి లేవు. దుర్మార్గంగా తప్పుడు ప్రచారం చేశారు. కేంద్ర ల్యాబ్లు ఎలాంటి జంతువుల కొవ్వు లేదని రిపోర్ట్ ఇచ్చాయి. సీబీఐ అదే విషయాన్ని సుప్రీం కోర్టుకి రిపోర్ట్ ఇచ్చింది. తప్పు చేసి ఉంటే వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి పేర్లు సీబీఐ ఎందుకు చేర్చలేదు. సీబీఐ వాళ్లకు క్లీన్ చిట్ ఇచ్చింది. అసలు సీబీఐ విచారణ కావాలని సుప్రీమ్ కోర్టును కోరిందే వైవీ సుబ్బారెడ్డి. చంద్రబాబు, లోకేష్, పవన్లు చెంపలేసుకుని క్షమాపణ కోరాలి. క్షమాపణ చెప్పకుండా మళ్లీ అదే దుర్మార్గపు అపార్థాలను ప్రచారం చేస్తున్నారు' అన్ని ÷ర్ అయ్యారు. సిగ్గు లేకుండా ప్లెక్సీలు వేయిస్తున్నారు. కుల మతాలను రెచ్చగొట్టే ప్లెక్సీలు పెట్టడం రాజ్యాంగ విరుద్ధం కాదా. ఇలానే మేము సూపర్ సిక్స్ అమలు చెయ్యలేదని ప్లెక్సీలు వేస్తే ఒప్పుకుంటారా. ప్లెక్సీలు పెట్టి ప్రజల్లో బావోగ్వేదాలు రెచ్చగొట్టేలా చెయ్యడం తప్పు కాదా?. ఇలాంటి దుర్మార్గాలను ప్రశ్నిస్తే మా వాళ్ళపై దాడులు చేయిస్తారా?. సీఎం చంద్రబాబుకి మంచి బుద్ది ప్రసాదించాలని దేవుణ్ణి కోరి గుడి నుండి వస్తుంటే దాడులు చేసారు. అంబటి రాంబాబుని పోలీసుల సమక్షంలో కర్రలు పట్టుకుని కారుపై దాడికి పాల్పడ్డారు. కారులో ఉన్న రాంబాబుని దారుణమైన భూతులు తిడుతూ దాడి చేసారు. ఒక్కడే ఉండటం వల్ల అంబటి ఆగ్రహానికి గురయ్యారు. అలాంటి సమయంలో నోట్లో నుండి రెండు తిట్లు వచ్చాయి. ప్రాణం మీదకి వచ్చినప్పుడు వచ్చిన తిట్లే తప్ప ఉద్దేశ్య పూర్వకంగా తిట్టలేదు. సంస్కారం ఉన్న వ్యక్తి కనుక ఆ మాటలు రావడంపై బాధపడి.. వివరణ ఇచ్చాడు. తిట్లు వచ్చినందుకు చింతిస్తూ వెనక్కి తీసుకున్నాడు. అలాంటి సంస్కారం ఉన్న అంబటిని చేతనైతే పొగడాలి.. కానీ దుర్మార్గంగా హత్య చెయ్యడానికి ప్రయత్నించారు. ఏకంగా 8 గంటల పాటు హత్యకు ప్రయత్నించారు. ఎమ్మెల్యే గల్లా మాధవి ఆధ్వర్యంలో పోలీసుల సమక్షంలో దాడి చేశారు. ఇంట్లో మహిళలను ఇష్టం వచ్చినట్లు తిడుతూ ఫర్నీచర్ పగలగొట్టారు. కార్లు ధ్వంసం చేసి.. ఆఫీస్ కి నిప్పు పెట్టారు. పోలీసులు బాధ్యతగా వ్యవహరించి ఉంటే ఇలాంటి దాడులు జరిగేవా?. డీజీపీ ఆఫీస్ కూతవేటు దూరంలో ఉంది.. పక్కనే బెటాలియన్ ఉంది.. కంట్రోల్ చెయ్యలేరా?. అధికారులకు ఫోన్లు చేసినా ఒక్కరు ఎత్తలేదు.. పక్కా ప్లాన్ ప్రకారం హత్యాయత్నం చేసారు' అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



# ఎపిలో గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయండి

## సిఎం చంద్రబాబును కోరిన కూతరు వెన్నెల



అమరావతి, నేటిధాత్రి:
ప్రముఖ విప్లవ గాయకుడు, కవి గద్దర్ కుమార్తె వెన్నెల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారు. ఈ సందర్భంగా ఆమె సీఎంకు వినతిపత్రం సమర్పిస్తూ, ఏపీలో గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. అలాగే ఆంధ్రా యూనివర్సిటీలోని ఆర్ట్స్ అండ్ కల్చరల్ విభాగానికి గద్దర్ పేరు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వెన్నెల, తెలుగు సాంస్కృతిక రంగానికి, ప్రజా ఉద్యమాలకు గద్దర్ చేసిన విశేష సేవలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆమె విజ్ఞప్తులపై సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు. తమ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ, గద్దర్ సేవలను గౌరవించేలా సానుకూల నిర్ణయం వెలువడుతుందన్న నమ్మకం తమకు ఉందని చెప్పారు.

# ఆల్ ఇండియా ఉమెన్ రైట్స్ కౌన్సిల్‌లో నూతన నియామకాలు



▸▸అఖిల భారత మానవ హక్కుల పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఇట్టిరెడ్డి శ్రీపాల్,రాముడుగు మండల అధ్యక్షులుగా పీచు ఇంద్రారెడ్డి

కరీంనగర్, నేటిధాత్రి: కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పీకాలో ఆల్ ఇండియా ఉమెన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల ఆనంద్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ఉమెన్ రైట్స్ కౌన్సిల్ మీటింగ్ ను నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన ఇట్టిరెడ్డి శ్రీపాల్ రెడ్డికి, రాముడుగు మండల అధ్యక్షులుగా నియమితులైన పీచు ఇంద్రారెడ్డికి జడికార్డు, నియామక పత్రాలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలువల ఆనంద్ చేతుల మీదుగా అందజేయడం జరిగినది. ఈసందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ ఆల్ ఇండియా ఉమెన్ రైట్స్ కౌన్సిల్ గురించి సూచనలు సలహాలు కార్యకలాపాలను వివరించారు. ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి, నియమక నిబంధనలకు లోబడి ఏదైనా సమాచారం అందిన వెంటనే పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధితులకు న్యాయం చేసే విధంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో చొప్పదండి మండల అధ్యక్షులు దుబ్బాక మల్లేశం, పింటి శ్రీనివాస్ రెడ్డి, ఇట్టవేణి రాములు, పొన్న లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అవకాశమిస్తే మరింత అభివృద్ధి చేస్తాం



▸▸14వ వార్డు అభ్యర్థి ఉమాదేవి రఘుపతి గౌడ్

పరకాల,నేటిధాత్రి: బుధవారం రోజున పట్టణంలోని 14వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి మార్త ఉమాదేవి రఘుపతి గౌడ్ వార్డులో ప్రచారం నిర్వహించారు.ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడిచిన కాలంలో వార్డులో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ,మరోసారి అవకాశం ఇస్తే వార్డును అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్తా ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు,మహిళా నాయకురాలు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపెడతా



▸▸ఎరవెల్లి అరుణ్ రావు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి

భూపాలపల్లి, నేటిధాత్రి: మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా 3వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎరవెల్లి జగపతి అరుణ్ రావు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కౌన్సిలర్ గా పోటీ చేసి ఓడిపోయాను కావున ఎప్పుడు నాకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా టికెట్టు ఇవ్వడం జరిగింది కాంగ్రెస్ పార్టీ మూడు సంవత్సరాలు అధికారం ఉంటుంది ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు డిసిసి జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆశీస్సులతో సిఆర్ నగర్ బాంబులగడ్డ హనుమాన్ నగర్ ను అభివృద్ధి చేస్తాను నేను ఈ కాలనీ బిడ్డను నన్ను ఆశీర్వదించండి ఇతర పార్టీ నాయకులు కాలనీకి ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదు. కావున మూడో వార్డు ప్రజలందరూ అందరూ నన్ను ఆశీర్వదించి చేయి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తాను. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా కన్నం యుగదీశ్వర్



భూపాలపల్లి, నేటిధాత్రి: మున్సిపాలిటీ సాధారణ ఎన్నికల్లో భాగంగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 4వార్డ్ బీజేపీ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి కన్నం యుగదీశ్వర్ యుగేందర్ ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభించి ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగో వార్డ్ ప్రజలు నన్ను ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి కౌన్సిలర్ అభ్యర్థిగా గెలిపించండి కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తాను నాలుగో వార్డు పక్కకు వారం సంతను తీసుకువస్తాను ప్రతి వార్డుకు ఒక బోరు వేసి నీటి సౌకర్యం కల్పిస్తాను కాలనీ సమస్యలను అన్నిటిని పరిష్కరిస్తానని వారు అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ అభ్యర్థిని ఆశీర్వదించండి వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్, నేటిధాత్రి:

తొమ్మిదో డివిజన్ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి పడిశెట్టి వసంత లక్ష్మీని అత్యధిక మెజార్టీతో కార్పొరేటర్ గా గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ లోని తొమ్మిదవ డివిజన్ కోతిరాంపూర్లో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు.

ఈసందర్భంగా కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని ఓటర్లకు వివరించారు. బిఆర్ఎస్, బిజెపితో సాధ్యం కాదని వారితో ఏపని కాదని రాజేందర్రావు పేర్కొన్నారు. వారికి ఓటు వేస్తే వృధానేనని తెలిపారు. గల్లీగల్లీలో ఏపని చేయాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు.



ప్రజలంతా పడిశెట్టి వసంతలక్ష్మిని ఆశీర్వదించి అండగా నిలిచి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి, గడ్డం విలాస్‌రెడ్డి, పడిశెట్టి భూమయ్య, మునిపల్లి ఫణిత, శ్యాంసుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మనసికొల్లసానికి దోహదం వార్డు సభ్యులు గాబ్రియల్

▸▸మెజెస్టిక్ క్రికెట్ టోర్నీ సీజన్.8 విజేతగా దిగ్వాల్ జట్టు



జహీరాబాద్, నేటిధాత్రి: జహీరాబాద్. గత వారం రోజులుగా కోహీర్ మండలంలోని దిగ్వాల్ గ్రామంలో అత్యంత ఉత్సాహంగా సాగిన 'మెజెస్టిక్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్-8 మంగళవారం నాడు ముగిసింది. హోరాహోరీగా సాగిన ఈ టోర్నీలో ఫైనల్ విజేతగా దిగ్వాల్ నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 40 గ్రామాల జట్లు పాల్గొని తమ ప్రతిభను చాటాయి.

సెమీఫైనల్స్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన దిగ్వాల్ మరియు రంజోల్ జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి క్రీడాభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మైదానం అంతా ఈలలు, కేకలతో మార్మోగింది. చివర వరకు ఉత్కంఠగా సాగిన పోరులో రంజోల్ జట్టుపై దిగ్వాల్ జట్టు ఘనవిజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. మ్యాచ్ అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో దిగ్వాల్ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు మరియు గ్రామ పెద్దలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విజేతలకు ట్రోఫీలను అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం వల్ల యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యం వెలుగులోకి వస్తుందని దిగ్వాల్ గ్రామ 10వ వార్డు సభ్యులు గాబ్రియేల్ పేర్కొన్నారు. టోర్నీని విజయవంతంగా నిర్వహించిన ఆర్గనైజర్లను ప్రత్యేకంగా అభినందించారు. ఓటమిని దిగమింగుకుని క్రీడా స్ఫూర్తిని చాటిన రంజోల్ జట్టును కూడా వారు కొనియాడారు. చివరగా, టోర్నీలో పాల్గొన్న 40 గ్రామాల ఆటగాళ్లకు మరియు నిర్వహణ కమిటీ ఫారుక్, మోసిన్, నర్సిములు, ఖయ్యాం లను అభినందించారు గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గెలుపే లక్ష్యంగా ముందుకు



▸▸7వ వార్డులో అభ్యర్థి సునీల్ ఎన్నికల ప్రచారం

పరకాల, నేటిధాత్రి: మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరడం వేయడమే లక్ష్యంగా తన గెలుపుకోసం 7వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పావుశెట్టి సునీల్ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి చేయి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని,వార్డును అభివృద్ధి బాటలో నడిపే లక్ష్యంతోనే మీ ముందుకు వచ్చానని తెలిపారు.మీరు సూచించిన మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుపై వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

మేడ్చల్, నేటిధాత్రి:

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి ప్రత్యక్షంగా లబ్ది చేకూరుస్తున్నాయని ఆ పథకాలే పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని రాష్ట్ర రోడ్లు, భవనాలు & సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. మేడ్చల్ నియోజకవర్గం అలియాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన ఎమ్మెల్సీ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ లతో కలిసి అలియాబాద్ 8వ వార్డ్ కాంగ్రెస్



అభ్యర్థి కంటం శ్వేత కృష్ణరెడ్డి ల తరపున ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి ప్రత్యక్షంగా లబ్ది చేకూరుస్తున్నాయని అన్నారు. ప్రజల ఆశీర్వాదాలతో మేడ్చల్ నియోజకవర్గంలోని అలియాబాద్ మునిసిపల్ లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తుంకి రమేష్, మేడ్చల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాధవరెడ్డి శంకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడు చింతలపల్లి పై బిఆర్ఎస్ జెండా ఎగర వేస్తాం

▸▸మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి


▸▸జగన్ గూడా, ఉద్దమర్రి లో ఎన్నికల ప్రచారం



మేడ్చల్, నేటిధాత్రి:

మూడు చింతలపల్లి మున్సిపల్ కోట పై బిఆర్ఎస్ జెండా మాజీమంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సంపన్ బోల్, జగన్ గూడ, ఉద్దమర్రి గ్రామాలలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారంలో పాల్గొన్నారు. భారీ ఎత్తున రోడ్ షో నిర్వహించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఉద్దేమర్రి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ లో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ గజ్జెల నాగేష్, యువనాయకులు డాక్టర్ భద్ర రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి అనిల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నవీన్, బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు పాల్గొన్నారు.

# చీకుర్తిలో మల్లన్న గుడి నిర్మాణం అధికారుల పరిశీలన



జహీరాబాద్, నేటిధాత్రి: న్యాల్కల్ మండలంలోని చీకుర్తి గ్రామంలో సర్వే నంబర్ 137లో జరుగుతున్న మల్లన్న గుడి నిర్మాణంపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో, కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో మహిష్మ అర్జున్, ఎంపీఓ సౌజన్య సోమవారం ఆ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు.

గ్రామస్తులతో మాట్లాడిన అధికారులు, గ్రామసభ తీర్మానం ప్రకారమే ఆలయ నిర్మాణం చేపట్టాలని సూచించారు. భవిష్యత్తులో వివాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, నిర్మాణ స్థలం చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని, నిబంధనల మేరకు పనులు కొనసాగించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ పరిశీలనతో గ్రామంలో నెలకొన్న సందేహాలు కొంతవరకు నివృత్తి అయ్యాయి.

# సంక్షేమ పథకాలే కాంగ్రెస్ విజయానికి పునాది

▸▸మూడుచింతలపల్లి, అలియాబాద్ మునిసిపల్ లో ఎన్నికల ప్రచారం, రోడ్ షో

▸▸మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపు.. ▸▸బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరికలు



మేడ్చల్, నేటిధాత్రి:

సంక్షేమ పథకాలే కాంగ్రెస్ విజయానికి పునాదిగా నిలుస్తాయని, మేడ్చల్ నియోజకవర్గంలో మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు & సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మేడ్చల్ నియోజకవర్గం మూడుచింతలపల్లి -- అలియాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన, ఎమ్మెల్సీ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ లతో కలిసి బుధవారం పార్టీ అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా ప్రభుత్వంగా రెండు సంవత్సరాల వ్యవధిలో అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎన్నికల హామీల మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ముఖ్యమంత్రి సహాయ నిధి, గృహజ్యోతి పథకం, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు వంటి పథకాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకొచ్చాయన్నారు. మున్సిపాలిటీల్లో కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఘన విజయం అందించాలని ఆయన కోరారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మహేందర్ రెడ్డి లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి ప్రత్యక్షంగా లబ్ది చేకూరుస్తున్నాయని అన్నారు. ప్రజల ఆశీర్వాదాలతో మేడ్చల్ నియోజకవర్గంలోని మూడు చింతలపల్లి, అలియా బాద్, ఎల్లంపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రత్నాల శ్రావణి మహేష్, బసవరెడ్డి ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నారాయణపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఉప్పరి రాంచంద్రయ్య, జీలకర ఉప్పరి మహిపాల్ ఎస్సి కమిటీ అధ్యక్షుడు, జీలకర్ర బన్నీ, మల్లికార్జున్, జీవన్, రఘుపతి, ఉప్పరి నర్సిములు తదితరులు పార్టీ లో చేరగా కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా యాదవ్, జిల్లా అర్బీవ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, అలియాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తుంకి రమేష్, మేడ్చల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# జగద్గురు శ్రీనివాస గురు స్వామికి ఘన స్వాగతం



జహీరాబాద్, నేటిధాత్రి: జహీరాబాద్ నియోజకవర్గంలోని యాదగిరి మఠాన్ని జగద్గురు సరస్వతి పీఠాధిపతులు శ్రీ శ్రీనివాస గురు స్వామి సందర్శించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ సమాజ బంధువులు ఆయనకు ఘన స్వాగతం పలికి, ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఏ. రాజేశ్వర్ చారి, మునేశ్వర్ చారి, సదానంద చారి, పి. రాజు చారి, వి. మారుతి చారి, బ్రహ్మయ్య చారి, హనుమాన్ చారి తదితర విశ్వకర్మ సమాజ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సంఘటన సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్లో జరిగింది.

# నర్సంపేట మున్సిపల్ ఎన్నికల బరిలో 120 మంది అభ్యర్థులు

▸▸బిఆర్ఎస్, కాంగ్రెస్,భాజపా నుండి అన్ని వార్డుల్లో త్రిముఖ పోటీ

▸▸ఎంసిపిఐ(యు) 5 సిపిఎం నుండి ఇద్దరు పోటీ



నర్సంపేట, నేటిధాత్రి: వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న ఎన్నికలలో 120 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ తెలిపారు.నామినేషన్ల ముగింపు వరకు 291 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా అందులో వివిధ కారణాలతో 66 నామినేషన్లు తిరస్కరణ అయ్యాయి. కాగా మొత్తం 225 ఉండగా నామినేషన్ల ఉపసంహరణ మంగళవారం చివరి రోజు కావడంతో 105 మంది అభ్యర్థులు వారి వారి నామినేషన్లు ఉపసంహరణ చేసుకున్నారు.వివిధ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కలిసి మొత్తం 120 ఎన్నికల బరిలో ఉన్నట్లు వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,మున్సిపల్ కమిషనర్ భాస్కర్ ప్రకటించారు.కాంగ్రెస్ పార్టీ నుండి 30 మంది అభ్యర్థులు, బిఆర్ఎస్ పార్టీ నుండి 30 మంది అభ్యర్థులు,భాజపా పార్టీ నుండి 30 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.ఎంసిపిఐ(యు) పార్టీ నుండి 1,4,16,19,20, వార్డుల్లో అభ్యర్థులు పోటీలో ఉన్నారు. సిపిఎం పార్టీ నుండి 10,23 వార్డులల్లో బరిలో ఉన్నారు.జనసేనా పార్టీ నుండి ముగ్గురు, ఇతర పార్టీల నుండి నలుగురు అభ్యర్థులు, మిగతా మొత్తం మంది స్వతంత్ర అభ్యర్థులుగా మొత్తం 120 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు.

# కేంద్ర బృందం పరిశీలించింది.

మరమత్తులు ఎప్పుడు

నిజాంపేట, నేటిధాత్రి: గత వర్షాలకు దెబ్బతిన్న నందిగామ 765 డీజీ రోడ్డు పై వంతెన, నిజాంపేట మల్లావెరువు మత్తడి రహదారి నేటికి పునర్నిర్మాణానికి నోచుకోలేదు.

అధికారులు తాత్కాలిక మరమ్మత్తులు చేసినా, శాశ్వత పరిష్కారం లభించలేదు.కేంద్ర బృందం వచ్చి నష్టాన్ని పరిశీలించిన పనులు ప్రారంభం కాకపోవడం పై స్థానికులు మండిపడుతున్నారు. నిజాంపేట -



నస్కల్ గ్రామాల మధ్య ప్రయాణం నరకప్రాయంగా మారిందని, వెంటనే నూతన బ్రిడ్జి ఏర్పాటు ఏర్పాటు చెయ్యాలంటున్నారు.

# గత ప్రభుత్వాలు మేడారం జాతర ను విజయవంతం చెయ్యలేదా లేక అడ్వటేజింగ్ చేసుకోలేదా కాంగ్రెస్ మంత్రి చెప్పాలి

▸▸ డా జాడి రామరాజు నేత



**ఏటూరునాగారం, నేటిధాత్రి:** బుధవారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 16వరకు తెలంగాణ తెలంగాణ నిజాం పరిపాలన ఉన్నాది అప్పుడు జాతర చేస్తే నిజాం పాలకుల ప్రజలను భయభ్రాంతులకు గురి చేసినప్పటికి కూడా ప్రజలు మేడారం జాతర అప్పటి పరిస్థులకు అనుకూలంగా జాతర జరిగేది కానీ తెలంగాణ కు స్వాతంత్రం స్వతంత్రం వచ్చిన తరువాత ప్రభుత్వం లు 1996 వరకు ఏజెన్సీ ప్రాంతం నుండి ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు లేకపోవడం వలన ప్రభుత్వ దృష్టికి మైదాన ప్రాంత నాయకులు 1952 నుండి ములుగు ప్రాంత వాసులు ప్రజాప్రతినిధులు ఉండడం వలన గుర్తించబడలేదు కానీ 1996 లో ఉప ఎన్నికల్లో చర్ప భోజారావు ఎమ్మెల్యే అయిన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో మేడారం జాతర ఆదివాసీ కుల దైవం అని చెప్పి ఒప్పించిన తర్వాత ప్రభుత్వం గుర్తింపు ఇచ్చింది తర్వాత పోదెం వీరయ్య ఈ ప్రాంతవాసుల వలన మేడారం జాతర అభివృద్ధి అయ్యింది ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నారు కానీ మేడారం జాతర కు వచ్చిన నిధులను 75% ములుగు లో ఖర్చు పెడుతున్నారు 25%నిధులు మాత్రమే మేడారం జాతర లో అభివృద్ధి కోసం ఖర్చు పెడుతున్నారు అన్నారు అదేవిదంగా మంత్రి మాటలు కాంగ్రెస్ నాయకులు మేడారం జాతర ను అభివృద్ధి చెయ్యనట్టు మాట్లాడుతూ అడ్వ?టేజింగ్ కోసం తపన పడుతున్నారు తప్ప అభివృద్ధి కోసం కాదని అన్నారు అదేవిదంగా గత ప్రభుత్వాలు అభివృద్ధి చెయ్యలేదు లేక గతం లో ఎన్నికైన మంత్రులు ఎమ్మెల్యే లు అడ్వ?టేజింగ్ చేసుకోలేదా పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి చెప్పాలని అన్నారు ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల అభివృద్ధి కోసం నేటి పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి 3 సంవత్సరాల వయస్సు లోనే ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల వారికి రాజ్యాధికారం కోసం పోరాటం చేసింది ఎంత నిజమో మేడారం జాతర అభివృద్ధి చేసినట్టు చెప్పుకోవడం కూడా అంతే నిజం అన్నారు అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడే మాటలు గత ప్రభుత్వం ఎప్పుడు మేడారం జాతర నిర్వహించలేదా కానీ ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాలకు రాజ్యాధికారం లక్ష్యంగా పోరాటం చేసింది కాబట్టి నేడు నాటి ఎమ్మెల్యే నేటి పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి అయ్యింది కాబట్టి మేడారం జాతర విజయవంతం చేసిందా అన్నారు అదేవిదంగా ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్తశుద్ధి ఉంటే మేడారం జాతర తెలంగాణ ప్రభుత్వం నిధులు కేటాయించిందా లేక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేశారో చెప్పాలని అన్నారు ఇప్పటికైనా ఆదివాసులు మంగపేట ఏటూరునాగారం కన్నాయిగూడెం మండలం లో ఉన్నా కాంగ్రెస్ బి ఆర్ ఎస్ నాయకులు మైదాన ప్రాంత నాయకుల జెండాలు మోస్తూ ఏజెన్సీ ప్రాంతం ను ఎడారి గా మార్చడానికి ప్రయత్నం చెయ్యకండి అన్నారు అలాగే ఈ ప్రాంత నాయకులకు జెండాలు మొయ్యడం మీద ఉన్న అభిమానం ఏటూరునాగారం బస్సు డిపో రెవిన్యూ డివిజన్ పైన లేక పోవడం బాధాకరం అన్నారు అదేవిదంగా ఏటూరునాగారం మండలం లోని ప్రజలు మేధావులు పత్రిక మిత్రులు అలోచించి అర్ధం చేసుకోండి కాంగ్రెస్ బి ఆర్ ఎస్ ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి పైన ప్రేమ అభిమానం ఉంటే ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ ఎందుకు ఆమోదం ఎందుకు పొందడం లేదో కాంగ్రెస్ బి ఆర్ ఎస్ నాయకులను నిలతీయ్యాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత అన్నారు

# ముఖ్యమంత్రి సభాస్థలిని పరిశీలించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే సత్యం



**కరీంనగర్, నేటిధాత్రి:** కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో గురువారం జరుగబోయే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ఏర్పాట్లను కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, వరంగల్ పడమర శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిలతో కలిసి పరిశీలించిన చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యం. ఈకార్యక్రమంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు, సుడా ఛైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, జిల్లా, మండల నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాల్కల్ దర్గా ఉర్సు జాతరలో భక్తజన సందోహం



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండల కేంద్రంలోని హజ్రత్ పీరైబ్ సాహెబ్ దర్గా వద్ద బుధవారం జరిగిన ఉర్సు జాతరకు భక్తులు భారీగా తరలివచ్చారు. జిల్లాలోని పలు గ్రామాలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు పీరైబ్ సాహెబ్కు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దువ్వా, నియాజ్, మొుక్కులు చెల్లించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, మహిళలు, పిల్లలు, వృద్ధులు కూడా హాజరై జాతర వాతావరణం భక్తిశ్రద్ధలతో నిండిపోయింది. భక్తుల రాకతో దర్గా పరిసరాల్లో సందడి నెలకొంది.

# అంచున పొంచి ఉన్న ప్రమాదం




▸▸ ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు

▸▸ ఆదమరిస్తే అనంత లోకాలకి

**గుండాల, నేటిధాత్రి:** గుండాల నుండి మణుగూరు వెళ్లే ప్రధాన రహదారి సాయనపల్లి గ్రామ సమీపంలో రహదారి మృత్యు మార్గంగా మారింది, ఆ రహదారి నుంచి వెళ్లే ప్రయాణికులు ఆదమరిస్తే అనంత లోకాలకు పోవడం ఖాయమని ఆదివాసీ నాయకులు సాయనపల్లి గ్రామానికి చెందిన వాగబోయిన చంద్రయ్య దొర అన్నారు. అయన మాట్లాడుతూ గత వర్షాకాలం సీజన్లో వరద ప్రవాహానికి కలవాటు కోతకు గురై ప్రమాదకరంగా మారింది స్థానిక పంచాయతీ అధికారులు ఆర్ అండ్ బి అధికారులు ఇంతవరకు ఈ సమస్యపై దృష్టి సారించకపోవడంతో ప్రమాదకర మలుపుగా మారింది ప్రయాణికులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున పలుమార్లు స్థానిక అధికార్ల కు చెప్పితే ఆర్ అండ్ బి అధికారలుకు తెలియజేసిన రెండు మూడు రోజులలో సరిచేస్తాం అని చెబుతున్నారే తప్ప సమస్యను పరిష్కరించడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకముందే ప్రమాదకరమైన ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన అన్నారు.

# 12న జరిగే జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.



▸▸ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**కరీంనగర్, నేటిధాత్రి:** కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు ప్రజా, వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఫిబ్రవరి 12వ తేదీన జరిగే జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని బుధవారం బొమ్మకల్ గ్రామంలోని సిమెంట్ గోదాముల వద్ద కార్మికులు సమ్మె వాల్ పోస్టర్ ను ఏఐటీయూసీ నాయకులు ఆవిష్కరించడం జరిగినది. ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, ఉపాధ్యక్షులు జంగము తిరుపతి యాదవ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను వాటాల అమ్మకం అలాగే వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర పెంచాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి అధిక నిధులు కేటాయించాలని, అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత ఇన్సూరెన్స్ సౌకర్యం, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ముఖ్యంగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలి ఇతర రంగాల కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని, తదితర డిమాండ్లకై ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో సిమెంట్ హమాలి కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిమెంటు గోదాం హమాలి సంగం ఏఐటీయూసీ నాయకులు బాగోతం వీరయ్య, కొమురయ్య, శ్రీనివాస్, ఐలయ్య, రాములు గౌడ్, శ్రీనివాస్ కొమురయ్య, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలు సమయపాలన పాటించాలి.

▸▸ సూపర్వైజర్ జయప్రద.



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండలం లోని నైన్ పాక గ్రామ సెక్టార్ మీటింగ్ ఓడితల లక్ష్మీ అంగన్వాడి టీచర్ కేంద్రంలో సమావేశము ఏర్పాటు చేసుకొవడం జరిగింది, జయప్రద సూపర్వైజర్ ఎజెండా అంశాలు, సమయపాలన, పిల్లల బరువు, ఎత్తు, పోషకాహార పంపిణీ, బాల్యవివాహాలు, గృహ సందర్శన, పిల్లల టీకాల గూర్చి రివ్యూ చేయడమైనది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బండి భగవాన్ , ఉపసర్పంచ్ కాంపల్లి శ్రీకాంత్ హాజరై పిల్లలకు బాలమృతం ,ఎగ్స్ పంపిణీ చేయడం జరిగింది. స్కూల్ హెచ్ఎం మహేందర్ మాట్లాడుతూ పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలకు, ప్రైమరీ స్కూల్స్ పంపించినట్లయితే నేటి బాలలే రేపటి పౌరులుగా అన్ని రంగాలలో ముందంజలో ఉంచుతామని అందుకు ప్రజా ప్రతినిధులు ప్రైవేట్ స్కూల్స్ కి వెళ్లకుండా సహాయ సహకారాలు అందించాలని కోరి ఉన్నారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ స్కూల్స్ ఎటువంటి సహాయం, సహకారాలుఅవసరం ఉన్న అందిస్తామని తెలిపినారు. 25.మంది అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కరు సుమలత హాజరైనారు.

# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్, సిపిఐ పార్టీ కలిసి పోటీ చేస్తున్న నేపద్యంలో ఒకటో వార్డులో సిపిఐ పార్టీ అభ్యర్థి కౌడగాని సాంబయ్య జోరుగా ప్రచారం నిర్వహించారు. ఒకటో వార్డ్ లో తనను గెలిపిస్తే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని, తారక రామ కాలనీ, అల్లూరి సీత రామ రాజు నగర్ ల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ప్రచారంలో భాగంగా కూటమి బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రచారం నిర్వహించారు. 40 ఏండ్లు గా సీ. పి. ఐ పార్టీ లో కార్య కర్త గా కొనసాగుతున్న తనకు ఒకటో వార్డ్ అభ్యర్థి గా సీ.పి. ఐడ బి. ఆర్.ఎస్ లు బల పరచారని తెలిపారు. కంకి కొడవలి గుర్తు కు ఓటు వేసి బారి విజయం అందించాలని కోరారు.

# ఎక్కిలి దేవికుంటలో కోనాపురం ఇందిరమ్మ ప్రచారం జోరు



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ నియోజకవర్గం, కోహీర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎక్కిలి దేవికుంట (1వ వార్డు) బిఆర్ఎస్ అభ్యర్థి కోనాపురం ఇందిరమ్మ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. "అభివృద్ధిని చూడండి.. ఆశీర్వదించండి" నినాదంతో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. బుధవారం జరిగిన ప్రచారంలో మహిళలు, వార్డు ప్రజలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. గతంలో వార్డులో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఈసారి 'కారు' గుర్తుపై భారీ మెజార్టీతో గెలుస్తామని, ఎక్కిలి దేవి కుంటను నంబర్ వన్ వార్డుగా తీర్చిదిద్దుతామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

▸▸ కోహిర్ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం: తలారి సతీష్



కోహిర్ పట్టణంలోని 2వ వార్డు భీమ్ నగర్ కాలనీ కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి తలారి సతీష్, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. ఇంటింటి ప్రచారానికి సిద్ధమైన ఆయన, కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేస్తూ పథకాలు అందరికీ అందుతున్నాయని, వార్డు ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని పేర్కొన్నారు. గతంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేశానని, మున్సిపల్ ఎన్నికల్లో గెలిపిస్తే వార్డు సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని ప్రజలను కోరారు.

# నెక్కొండ మండలంలో వైద్య శిబిరం



**నెక్కొండ, నేటిధాత్రి:** నెక్కొండ మండల వైద్యాధికారి డా. సుమన్ ఆధ్వర్యంలో గొల్లపల్లి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 115 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేపట్టగా, 11 మందికి రక్త నమూనా పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా గ్రామంలో వైద్య సిబ్బంది ఫీవర్ సర్వే నిర్వహించి, 'ఫ్రైడే డ్రై డే' పాటించేలా ప్రజలను అప్రమత్తం చేశారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సీజనల్ వ్యాధులు అయిన జ్వరం, దగ్గు, జలుబు, ఆయాసం వంటి సమస్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యుడు డా. రాహుల్, హెల్త్ అసిస్టెంట్లు రవిచంద్ర రెడ్డి, నాగలక్ష్మి, ఆశ కార్యకర్తలు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# 3వ వార్డు అభ్యర్థి పిల్లలమర్రి శారద నారాయణ గెలిపించండి



▸▸ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పిల్లలమర్రి శారద నారాయణ 16వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జ్యోతుల మంజుల ని గెలిపించాలంటు ప్రచారం నిర్వహించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా నిజాయితీతో, నిబద్ధతతో ఈ ప్రాంత అభివృద్ధి కోసం పని చేశాం.రాబోయే సంవత్సరాల్లో కూడా అవినీతికి తావు లేకుండా పనిచేస్తానని మాట ఇస్తున్నాం.అందుకే మీ అందరి ఆశీర్వాదం అవసరం. భూమి పట్టాల విషయంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే స్పష్టంగా చెప్పా, ప్రైవేట్ పట్టా భూముల విషయంలో, పట్టాదారులను ఒప్పించి ప్రభుత్వానికి గిఫ్ట్ డీడ్ ఇచ్చి, ఎమ్మార్వో ద్వారా మీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయిస్తామని చెప్పడం జరిగింది ఆ దిశగా పనిచేసినం,త్వరలోనే వాళ్ళని ఒప్పించి మీకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. 3వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న పిల్లలమర్రి శారద నారాయణ ని 16వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న జ్యోతుల మంజుల ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలి



పదో తరగతి టాపర్లకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నగదు పారితోషకం .

**నల్లబెల్లి, నేటిధాత్రి:** ప్రభుత్వ విద్యను ప్రోత్సహించి గ్రామీణ ప్రాంత ప్రజలను ఆర్థిక నష్టపోకుండా ఉండాలని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వరంగల్ డివిజన్ మేనేజర్ వరప్రసాద్ అన్నారు . బుధవారం నల్లబెల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు చదువుకో తెలంగాణ అనే కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు చదువులో ముందుండాలని సూచించారు . ఈ సందర్భంగా డిఎం వర ప్రసాదు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు రాష్ట్రస్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతిభవంతులైన విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో నగదు పంపిణీ చేపట్టినట్లు చెప్పారు . రాష్ట్రస్థాయిలో టాపర్ గా వచ్చిన విద్యార్థికి 5 లక్షలు , రెండో స్థానం విద్యార్థికి 3 లక్షల రూపాయల తో పాటు ప్రతి జిల్లా స్థాయి మొదటి స్థానం విద్యార్థులకు 2 రెండు లక్షల చొప్పున,119 నియోజకవర్గస్థాయి విద్యార్థులకు లక్ష రూపాయలు , రాష్ట్రంలోని 6 29 మండల స్థాయిలో ప్రథమ టాపర్లకు పదివేల చొప్పున నగదును శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ అందిస్తున్నా అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు అంబి వసంత , కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల ప్రత్యేక అధికారి ఏ . సునీత నందిగామ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు తోపాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నర్సంపేట బ్రాంచ్ మేనేజర్ యాదండ్ల రాజు , నల్లబెల్లి డివో పి . శ్రీను , బీడీఈ చరణ్ రాజ్, విజయ్ రెడ్డి లు పాల్గొన్నారు

# జిల్లా ప్రథమ ర్యాంక్ సాధించిన జోషి ప్రచోదనా



**జహీరాబాద్, నేటిధాత్రి:** హైదరాబాద్లోని రవీంద్ర భారతి వేదికగా నిర్వహించిన ప్రతిష్ఠాత్మక అవార్డు ప్రదాన కార్యక్రమంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లాకు చెందిన డా. ఆర్.ఎల్.ఆర్ స్కూల్ 9వ తరగతి విద్యార్థిని జోషి ప్రచోదనా (తండ్రి: హరి కిషన్) ప్రతిభా పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించింది. ఆమెకు ఈ అవార్డును సినీ నటుడు శ్రీకాంత్ మరియు ముఖ్య అతిథుల సమక్షంలో ప్రదానం చేశారు. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్యులు గంటి శ్రీనివాస్ రావు ఎమ్మెల్యే చింతామణి ప్రభాకర్, ప్రత్యేక అతిథిగా నటుడు శివాజీ, ప్రేరణాత్మక వక్త సుధీర్ సాంద్రం అలాగే సూచిర్ ఇండియా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ వై. కిరణ్ తదితరులు హాజరయ్యారు. చిన్న వయసులోనే ఈ స్థాయి విజయాన్ని సాధించడం విశేషంగా నిలిచింది. జోషి ప్రచోదనా సాధించిన ఈ ఘనత పాఠశాలకూ, కుటుంబానికీ గర్వకారణమైంది.

# కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధిని చూసి ప్రజలు ఓట్లు వేస్తారు

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రజలు ఓట్లు వేస్తారని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని టీబీ క్వార్టర్స్ కారల్ మార్క్స్ కాలనీ 26 వార్డు అభ్యర్థి దుర్గం రాధా జలయ్య 7వార్డు అభ్యర్థి నూకల భూలక్ష్మి చంద్రమౌళి గెలుపుకై సీపీఐ సీపీఐ(యం) పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కొరకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, వార్డుల ఎన్నికల ఇంచార్జీ లతో కలిసి ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో నిర్వహించిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో వారు మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలు ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం నిరంతరం కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజుకుమార్, సీపీఐ(యం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# ప్రజాధనాన్ని కాంటా వేస్తూ ఎమ్మెల్యే సిసిరోడ్ల వ్యాపారం

**29 వ వార్డు బిఆర్ఎస్ ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి,నన్నపనేని నరేందర్**

**29 వ వార్డులో నాగెల్లి పద్మ వెంకటనారాయణ గౌడ్ ను గెలిపిస్తే.. మరో కుర్చీవేస్తా..**

**వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నర్సంపేట ఎన్నికల ఇన్చార్జి నన్నపనేని నరేందర్**

**కాంట్రాక్టర్ అవతారంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**


**అభివృద్ధి జరిగేది బిఆర్ఎస్ తోనే..రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే.**

**నేను తెచ్చిన నిధులతోనే నర్సంపేటలో రోడ్లు పోస్తున్నడు....నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**





**నర్సంపేట, నేటిధాత్రి:** మహిళల పథకాలతో వారిని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ప్రజలను మోసం చేస్తున్నది. ఇదే క్రమంలో నర్సంపేట పట్టణంలో ప్రజలను పట్టించుకోని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంట్రాక్టర్ అవతారంతో ప్రజాధనాన్ని కాంటావేస్తూ నకిలీ సిసి రోడ్ల పర్సులు చేస్తున్నారని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే, నర్సంపేట మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి నన్నపనేని నరేందర్ ఆరోపించారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగెల్లి పద్మ వెంకటనారాయణ గౌడ్ ఇంటింటి ప్రచారం చేపట్టగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి,వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నర్సంపేట ఎన్నికల ఇన్చార్జి నన్నపనేని నరేందర్ పాల్గొని ప్రచార చేపట్టారు. ఈ సందర్భంగా నన్నపనేని నరేందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులతోనే నేడు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంట్రాక్టర్ గా అవతారంతో క్రషర్ మిల్లుతో సహా అన్ని సొంత వస్తువులతో నాణ్యత లేని రోడ్లను పోసి ధనాన్ని దోచుకుంటున్నాడని, ఇప్పటికిప్పుడే రోడ్లకు సంబంధించిన నిధులు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం, నెలకు 2500 మహిళా పథకంలాంటి మరెన్నో మహిళా పథకాల ఆశలతో ప్రభుత్వం మోసం చేసి అధికారంలోకి వచ్చిందని ఈ మోసం చేసిన ప్రభుత్వాన్ని దెబ్బ కొట్టేందుకు మహిళలకు ఇదే సదవకాశం అని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసపోయి గోసపడుతున్నాం..వచ్చింది వాళ్ళు మనవాళ్ళు ఉంటే అభివృద్ధి మనదే.. అని నరేందర్ వివరించారు.గతంలో ఎమ్మెల్యే మాధవరెడ్డి ముందు..తర్వాత సుదర్శన్ రెడ్డి వచ్చాక నర్సంపేట అభివృద్ధిని పరిశీలన చేసుకోవాలని కోరారు.కరోనా సమయంలో ప్రజలను విడిచిపెట్టి పోయిన వ్యక్తి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి..ప్రజల కోసం నిత్యం పనిచేసిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అని నర్సంపేట బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ కోరారు. నర్సంపేట పట్టణం బిఆర్ఎస్ ప్రభుత్వంలోని అభివృద్ధి జరిగిందని.. ఇక నుండి అభివృద్ధి జరిగేది బిఆర్ఎస్ తోనే..రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే.. అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నర్సంపేట పట్టణ అభివృద్ధి కోసం 42 కోట్ల రూపాయల నిధులు తెచ్చాను.. ఆ నిధులను రద్దుచేసి మరల అవే నిధుల కోసం జీవోలు మార్చి రూ.42 కోట్ల నిధులతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శ్రీ మాత కన్స్ట్రక్షన్ పేరుతో కాంట్రాక్టర్ రూపంలో ఎన్నికల ముందు హడావుడిగా పనులు చేస్తున్నారు.ఈ నిధులు నావి కాదా అని ఎమ్మెల్యేను ప్రశ్నించారు.కేసీఆర్ ప్రభుత్వ హయంలో నర్సంపేట మెడికల్ కళాశాల నిర్మాణం చేస్తే ఇటీవల నర్సంపేటలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి ఆ నిధులు ఏమి ఇచ్చామని ఒక రాయి వేసి శంకుస్థాపన చేశారని ఎద్దేవ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాధవ రెడ్డికి రెండు సంవత్సరాలుగా ఎలాంటి సత్సంబంధాలు లేనప్పటికీ సీఎంకు.. ఎమ్మెల్యేకు నెల రోజుల్లోనే మాటలు కలిసి పనులు వెంటనే ఎలా ప్రారంభం. చేశారు. ఆ నిధులు ఎక్కడివి అని పెద్ద సుదర్శన్ రెడ్డి అడిగారు. పట్టణంలోని నిరుపేద ప్రజలకు శుభకార్యాల కోసం ఏసీ ఆడిటోరియం ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తే నేటికీ ప్రారంభం చేయలేదని ఆరోపించారు.మహిళా పథకాలతో కాంగ్రెస్ పార్టీకి తలొగ్గిన ప్రజలకు మోసం జరిగింది. నాగెల్లి పద్మ వెంకటనారాయణ గౌడ్ వార్డు కౌన్సిలర్ గా గెలిపించండి..మరో గౌరవ పదమైన మెట్టుపై నిల్చుపెడుతానని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, వార్డు బాధ్యులు, పార్టీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంగ జయ ప్రచారంలో ముందంజ



**చేర్యాల, నేటిధాత్రి:** చేర్యాల మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 4 వ వార్డు అభ్యర్థి వంగ జయ ప్రచారంలో దూసుకుపోతున్నారు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలందరికి వివరిస్తూ తాను గెలిస్తే ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సంక్షేమ ఫలాలను ప్రజలందరికీ అందిస్తానని మరియు చేర్యాల మున్సిపాలిటీ లో 4 వ వార్డు అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఇందిరమ్మ ఇండ్లు మరియు పేదలకు సన్న బియ్యం గృహజ్యోతి మరియు ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ ప్రజల మనసు దోచుకున్న కాంగ్రెస్ పార్టీ నే గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా ప్రచారంలో పూర్మ ఆగం రెడ్డి ఆడెపు చంద్రయ్య అంబాల రాము రాగుల శ్రీనివాస్ రెడ్డి తాటికొండ సదానందం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# నూతన గౌడ సంఘం క్యాలెండరు ఆవిష్కరణ



**నడికూడ, నేటిధాత్రి:** నూతన గౌడ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పోశాల సురేష్ గౌడ్,జిల్లా ఇంచార్జ్ తాళ్లపెల్లి హరికృష్ణ గౌడ్, మండలం అధ్యక్షులు పోశాల అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ రోజు వరికోల్ గ్రామంలో ఎల్లమ్మ పండగ పురస్కరించుకొని నూతన గౌడ సంఘం క్యాలెండరు ఆవిష్కరణ చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం పెద్దమనిషి పోశాల సమ్మయ్య గౌడ్,గ్రామ అధ్యక్షులు పోశాల రమేష్ గౌడ్,గ్రామ ఎల్లమ్మ టెంపుల్ అధ్యక్షులు పోశాల అశోక్ గౌడ్,ఉపాధ్యక్షులు తాళ్లపెల్లి రాజు గౌడ్,గ్రామ కమిటీ మెంబెర్స్ ఒల్లలా మల్లయ్య గౌడ్,పోశాల రాజు గౌడ్, తాళ్లపెల్లి రఘుపతి గౌడ్, తాళ్లపెల్లి సదానందం గౌడ్, ఓల్లాల కిరణ్ గౌడ్,పోశాల సంపత్ గౌడ్,నూతన గౌడ సంఘం అధ్యక్షులు ఉడుతల బాలకృష్ణ గౌడ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా రావటం జరిగింది. వారితో పాటు రాష్ట్ర కమిటీ మెంబెర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనంద్ గౌడ్,కిరణ్ కుమార్ గౌడ్, రమేష్ గౌడ్,అంజి గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించండి



**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**భూపాలపల్లి, నేటిధాత్రి:** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 24, 25, 23 వార్డులు టీ – 2 క్వార్టర్స్, కారల్ మార్క్స్ కాలనీ, 6 ఇంక్లైన్ రోడ్డు రాజీవ్ నగర్ కాలనీలల్లో సీపీఐ సీపీఐ(యం) పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు వేముల జ్యోతి – శ్రీకాంత్, పొనకంటి మేఘన – శ్రీనివాస్, శిరుప స్వప్న – అనిల్ ల గెలుపు కొరకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజుకుమార్, సీపీఐ(యం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, ముఖ్య నాయకులు ఆయా వార్డుల ఎన్నికల ఇంచార్జీ లతో కలిసి ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులల్లో నిర్వహించిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడారు. అంతకుముందు 22వ వార్డుకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అంతకుముందు 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను ప్రారంభించారు. 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ముంజాల రవీందర్ గౌడ్ కు చెందిన ఎన్నికల ప్రచార రథాన్ని ఎమ్మెల్యే జీఎస్సార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్: విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంచే కార్యక్రమం



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ నియోజకవర్గం, ఝరాసంగం మండలంలోని కుప్పానగర్ జిల్లా పరిషత్ హై స్కూల్లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ 'చదువుకో తెలంగాణ – బాగా చదవండి' అవగాహన కార్యక్రమం నిర్వహించింది. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని, ప్రతిభను వెలికితీయడం దీని లక్ష్యం. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి పోటీల్లో ప్రతిభచూపిన వారికి నగదు బహుమతులు అందజేస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. సుమారు 80 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో, ఉన్నత లక్ష్యాలతో రాణించాలని వక్తలు సూచించారు. గ్రామ సర్పంచ్ రాజ్కుమార్, ఉపసర్పంచ్ వాహబ్, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయులు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బి.డి.ఎం సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**రేగొండ , నేటిధాత్రి:** బుధవారం రేగొండ మహాత్మా జ్యోతి భా పూలే బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహించిన సామాజిక న్యాయ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతి బా పూలే చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాలు, మహిళలు, దివ్యాంగులు, వెనుకబడిన తరగతుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.సామాజిక న్యాయం ద్వారా సమానత్వం, సమాన అవకాశాలు, గౌరవప్రదమైన జీవనం సాధ్యమవుతాయని తెలిపారు. ప్రతి పౌరుడు చట్టపరమైన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. వివక్షకు తావు లేకుండా సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అనంతరం సామాజిక న్యాయం పాటింపుపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ హరికృష్ణ, సహాయ బిసి సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, తహసీల్దార్ శ్వేతా, ఎంపిడిఓ వెంకటేశ్వర రావు, డిసిఓ స్వప్న, ప్రిన్సిపాల్ అపర్ణ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# న్యాల్కల్ దర్గాలో అంతర్రాష్ట్ర కుస్తీ పోటీలు




**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండల కేంద్రంలోని ఉర్సే షరీఫ్ పీరైబ్ సాహెబ్ దర్గా ప్రాంగణంలో జరిగిన అంతర్రాష్ట్ర కుస్తీ పోటీలు ఉత్సాహంగా ముగిశాయి. ఈ పోటీలకు మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి పలువురు పైల్వాన్లు తరలివచ్చి తమ సత్తా చాటారు. న్యాల్కల్ కుస్తీ పోటీలు ఎంతో ఉత్సాహంగా సాగాయి. మహారాష్ట్ర, హైదరాబాద్ తో పాటు వివిధ ప్రాంతాల మల్లయోధులు పాల్గొన్న ఈ పోటీల్లో, హైదరాబాద్ కు చెందిన కుశాల్, మహారాష్ట్ర ప్రత్యర్థిని ఓడించి విజేతగా నిలిచారు. విజేత కుశాల్ కు రూ.25,000 నగదు బహుమతితో పాటు శాలువా కప్పి సన్మానించారు. యువత కేరింతల మధ్య జరిగిన ఈ పోటీలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి, ఉర్సు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# ఈనెల 8న సీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

**కోటంచ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** ఈనెల 8న మంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బుధవారం కోటంచలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సంకీర్త్ కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ ముందుగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు, పూజారులు సంప్రదాయ ఆలయ మర్యాదలతో వడివట్టం కట్టి ఘన స్వాగతం పలికారు. భద్రత, ట్రాఫిక్, మౌలిక సదుపాయాలపై సమీక్షఅనంతరం దేవాలయ పరిసరాల్లో సీఎం పర్యటనకు సంబంధించి భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, పారిశుధ్యం, త్రాగునీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ప్రతి సెక్టార్ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమిస్తామని తెలిపారు.



దేవాలయాన్ని సుందరంగా అలంకరించాలని, పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి ముమ్మరంగా శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా అందించాలన్నారు. ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ సీఎం పర్యటన దృష్ట్యా నాలుగు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సౌకర్యంగా దారి సూచించే సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. సీఎం పర్యటనలో భాగంగా హెలిప్యాడ్ ఏర్పాటు స్థలాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీ ముందుగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, విద్యుత్తు శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, ఆర్డబ్ల్యుఎస్ ఈ శ్వేత, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, ఆలయ ఈఓ మహేష్, తహసీల్దార్ శ్వేత, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఎంపిఓ రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



**కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు**

**నర్సంపేట, నేటిధాత్రి:** కార్మిక చట్టాల సవరణను వ్యతిరేకిస్తూ కార్మికులకు నష్టం జరిగే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని బుధవారం అఖిలపక్ష కార్మిక సంఘాలైన బిఆర్టియు,ఏఐటియుసి, ఐఎఫ్టియు, మాస్ లైన్ ఐఎఫ్టియు సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్, కమిటీ కార్యదర్శి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు సింగరకొండ మాధవ శంకర్ లకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈసందర్భంగా బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు,హమలీ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ.ఏ ఐ టి యు సి సివిల్ సప్లై రాష్ట్ర నాయకులు గుంపెల్లి మునీశ్వర్,ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ దేశంలో ఉన్న బడా కార్పొరేట్ శక్తులు దోపిడీ చేసుకోవడానికి కార్మిక చట్టాలు అడ్డుగా ఉన్నాయని సాకుతో కేంద్ర ప్రభుత్వంతో మిలకత్ అయ్యి కార్మిక చట్టాల సవరణ చేయడం సరికాదని ఆరోపించారు.కార్మిక వర్గం ఒకటై ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పెరమండ్ల రవి, రాములు, జనార్ధన్, ప్రసాద్, మల్లయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడు జర్నలిస్ట్ గా ఇప్పుడు ప్రజా సేవకుడిగా

- దబ్బుకు కాదు అభివృద్ధికి ఓటు వెయ్యండి
- భగత్ సింగ్ నగర్, రంగారెడ్డి, సీపీఐ కాలనీలు
- ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చూపిస్తా
- మీ కుటుంబంలో బిడ్డగా ఉంటా పిలిస్తే పలుకుతా
- ప్రజల ముందుకు 17వార్డు అభ్యర్థి జర్నలిస్ట్ ఆనంద్
- అభివృద్ధిలో 20 ఏళ్లు వెనకబడ్డాయి.

**చేవెళ్ల, నేటిధాత్రి:** ఒకప్పుడు ఎన్నికలు నిజాయితీగా ప్రజాపక్షపాతంగా, చదువుకున్న విజ్ఞానవంతులు, సామజిక స్పృహ కలిగిన వ్యక్తుల మధ్య జరిగేవని, కాని ఇప్పుడున్న రాజకీయం డబ్బులు ఉన్నవాడికే సొంతం అన్నవిదంగా రాజకీయాలు మారిపోయాయని సీనియర్ జర్నలిస్ట్ 17వ వార్డు బిఆరెస్ అభ్యర్థి కడమంచి ఆనంద్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు డబ్బుకు లిక్కర్ కు లొంగి 5 ఏళ్ళ మీపవిత్రమైన ఓటును అమ్ముకోవద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఒకప్పుడు రాజకీయాలు మంచికి, మమకారానికి అభివృద్ధి.పతానికి మధ్య జరిగేవని కాని ఇప్పుడు డబ్బుకు - అభివృద్ధికి నిజాయతికి మధ్య ఎన్నికలు జరుగుతు న్నాయని అన్నారు. బుధవారం సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి మల్గారి విజయ్ భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు వార్డు ప్రజలతో కలిసి 17వార్డులోని భగత్ సింగ్ నగర్, రంగారెడ్డి, సీపీఐ కాలనీలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఒక్కరోజు మీ ఓటు తీర్పు, ఐదేళ్ల మీ అభివృద్ధికి బాటలు వేస్తానని ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ప్రతి కుటుంబంలో ఏ సమస్య ఉన్న మీ ఇంటి బిడ్డగా పిలిస్తే పలుకుతానని అన్నారు. తాను జర్నలిస్టుగా 20 ఏళ్ళు సమాజానికి సేవచేసానని, ఇప్పుడు చేవెళ్ల పట్టణ అభివృద్ధిలో భాగస్వామిగా సేవ చేసేందుకు పోటీ చేస్తున్నట్టు తెలిపారు. వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమని తాను గెలిచిన వెంటనే వార్డులల్లో ప్రధాన సమస్యలను పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని ఒక్క అవకాశం ఇచ్చి



ఆశీర్వదించమని ఓటర్లను కోరారు. ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో ఇచ్చిన హామీల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామనితెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. తనకు వార్డు ప్రజల మద్దతు బాగుందని తెలిపారు. ఆయన వెంట బిఆరెస్ నాయకులు వార్డు ప్రజలు ఉన్నారు.

# సిపిఐ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

- ఇండ్ల పట్టాలు ఇప్పించిన గొప్ప చరిత్ర సీపీఐ పార్టీది...
- చేవెళ్లలో త్వరలో 700 వందల గుడిసెలకు పట్టాలు...
- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

**చేవెళ్ల, నేటిధాత్రి:** చేవెళ్ల మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. బుధవారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో సీపీఐ మండల పార్టీ కార్యదర్శి ఎం. సత్తిరెడ్డి అధ్యక్షతన సీపీఐ నాయకుల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ చేవెళ్ల మున్సిపాలిటీ ఎన్నికల బరిలో సిపిఐ పార్టీ నుండి 10వ వార్డులో పోటీచేస్తున్న ఎండి.మక్బూల్ ను 17వ వార్డులో పోటీలో ఉన్న సార్ల వెంకటేష్ లను కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించే విదంగా నాయకులు శ్రమించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పార్టీ నాయకులకు సూచించారు. భారత కమ్యూనిస్టు పార్టీ చేవెళ్ల ప్రాంతంలో గత 30 సంవత్సరాలుగా ఎన్నో ప్రజా సమస్యల పైన అలుపెరుగని పోరాటం చేసి ప్రజా సమస్యలు పరిష్కరించిందని, ఇండ్లు లేని నిరుపేదల కోసం భూ పోరాటాలు నిర్వహించి చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ వెనకాల 200 ఇండ్ల స్థలాలు ఇప్పించి వారికి పట్టాలు ఇప్పించడం జరిగిందని, అదేవిధంగా భగత్ సింగ్ నగర్, రామన్నగూడలో, మొయినాబాద్ మండలంలోని తోలుకట్ట గేటు దగ్గర భూ పోరాటాలు నిర్వహించి ఎంతోమంది ఇండ్లు లేని నిరాశ్రయులకు ఇండ్ల స్థలాలు ఇండ్ల పట్టాలు ఇప్పించిన గొప్ప చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి చెందుతుందని అన్నారు. ప్రస్తుతం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని 75వ సర్వే నెంబర్ లో నాలుగు ఎకరాల స్థలములో 700 వందల గుడిసెలు వేసి భూ పోరాటం నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో వారికి పట్టాలు వచ్చేంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ వారికి అండగా ఉండి పోరాటం నిర్వహిస్తుందని ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి కె రామస్వామి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం ప్రబు లింగం ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు 10వ వార్డు అభ్యర్థివి ఎండి మక్బూల్ 17వ వార్డు అభ్యర్థి సార్లా వెంకటేష్, ఎన్ ఎఫ్ ఐ డబ్లు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, బి కే యం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, గీత పనివాళ్ల సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్ , పాపయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.



# వన దేవతల సన్నిధిలో భక్త జనసందోహం.



తిరుగువారం రోజున కొనసాగిన భక్తుల రద్దీ.

**ములుగు, నేటిధాత్రి:** శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర బుధవారం తిరుగువారం సందర్భంగా వన దేవతల సన్నిధిలో భక్త జనసందోహం తో కోలాహలంగా మారింది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మొదట గా జంపన్న వాగు లో పుణ్య స్నానాలు ఆచరించి వన దేవతలకు బంగారం,ఒడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.భక్తుల రద్దీ కొనసాగుతున్నా తరుణం లో అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.జాతర పరిసర ప్రాంతాలలోని వ్యర్థాలను పారిశుధ్య కార్మికుల ద్వారా తొలగిస్తూ వ్యాధులు ప్రబలకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.తిరుగువారం సందర్భంగా వన దేవతల పూజారులు కన్నేపల్లి ఆలయం లో శుద్ధి కార్యక్రమం నిర్వహించి వన దేవతలకు దీప దూప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవార్ల పూజ సామాగ్రి,పట్టు వస్త్రాలను పూజారులు భద్రపరుస్తారు.

# రైతుల సౌకర్యార్థం రహదారి పరిశీలన

**కరకగూడెం వైకుంఠధామం నుంచి మైసమ్మ చెట్టు వరకు రహదారి మరమ్మతులకు చర్యలు..**

**కరకగూడెం, నేటిధాత్రి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలం,కరకగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని వైకుంఠధామం నుంచి మైసమ్మ చెట్టు పక్కగా ఉన్న రహదారి రైతుల రాకపోకలకు అనుకూలంగా లేకపోవడంతో, ఈరోజు మన అభిమాన నాయకులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు , ఎన్.ఆర్.ఇ.జి. ఎస్ జే ఈ తో మరియు గ్రామ పెద్దలు కొంపెల్లి పెద్ద రామలింగం గ,జలగం వెంకన్న ,స్థానిక రైతులతో కలిసి ఆ రహదారిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న



ఇబ్బందులను గుర్తించి, త్వరితగతిన మరమ్మతులు చేపట్టాలని అధికారులను కోరడం జరిగింది. గ్రామంలోని మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తెలిపారు

# చేర్యాల కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులనే గెలిపించండి

**కాంగ్రెస్ పార్టీ చేర్యాల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ముస్తాల తేజ**


**చేర్యాల, నేటిధాత్రి:** చేర్యాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ చేర్యాల మున్సిపల్ చైర్మన్ 2 వార్డ్ అభ్యర్థి ముస్తాల తేజ అన్నారు ఈ సందర్భంగా తన సొంత వార్డులో ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ ఫలాలు ప్రజలందరి మనసును దోచుకున్నదని చేర్యాల మున్సిపల్ మేము హస్తగతం చేసుకుంటామని అన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సంక్షేమ ఫలాలను వివరిస్తూ గృహజ్యోతి ఇందిరమ్మ ఇండ్లు మరియు ఆర్టీసీ మహిళలకు ఉచిత ప్రయాణం పేదలకు సన్న బియ్యం వంటి ఎన్నో సంక్షేమ ఫలాలను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు చేర్యాల మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని మరియు ప్రజలందరికీ సేవ చేయడానికి మీ ముందుకు వచ్చానని రెండో వార్డ్ కౌన్సిలర్ గా నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో చేర్యాల పట్టణాన్ని అగాథంలో నెట్టివేశారని అన్నారు ఈ కార్యక్రమంలో భూమి గారి మనోహర్ ముస్తాల ప్రకాష్ కాలం సంజీవయ్య చెవిటి లింగం భూమిగారి మహేందర్ ముస్తాల కిష్టయ్య పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు మరియు మహిళలు పాల్గొన్నారు



# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, నేటిధాత్రి:** 2వ సాధారణ మున్సిపాలిటీ/మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరుగనున్న పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో పి.ఓ., ఎ.పి.ఓ. లకు నిర్వహించిన శిక్షణహొకార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపాలిటీ/మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 ఓటర్లకు మించకుండా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో కేటాయించబడిన సిబ్బందికి పోలింగ్ ప్రక్రియలోని ప్రతి అంశం తెలిసి ఉండాలని,ఓటింగ్ కంపార్ట్మెంట్హొగోప్యత నిర్వహణ సక్రమంగా చేయాలని తెలిపారు.ఇతరులకు బదులుగా ఓటు వేయడం, ఒకటికి మించి ఓటు వేయడం జరగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని,పోలింగ్ ముగిశాక తీసుకోవలసిన జాగ్రత్తలు,పాటించవలసిన నియమాలపై శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.పోలింగ్ అధికారులకు కేంద్రాలలో త్రాగునీరు,మూత్రశాలలు, లైటింగ్,ఫ్యాన్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, గర్భిణీ స్త్రీలు,బాలింతలు మినహాయింపు కోరినట్లయితే ఆమోదించడం జరుగుతుందని,మిగతా వారికి అత్యవసర ఆరోగ్య పరిస్థితులు,ఇతర ఇబ్బందులు



తలెత్తితే తప్ప పోలింగ్ విధులలో మినహాయింపు ఉండదని తెలిపారు.11వ తేదీన పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని,12 రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే),13వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్ అన్వేష్, మాస్టర్ ట్రైనర్ హరిప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని తూచ తప్పకుండా పాటించాలి

**జిల్లా ఎన్నికల ఎక్సపెన్డిచర్ అబ్జర్వర్ సునయన చౌహాన్**

**మేడ్చల్, నేటిధాత్రి:** ఎన్నికల నియమావళిని తూచ తప్పకుండా పాటించాలని జిల్లా ఎన్నికల ఎక్సపెన్డిచర్ అబ్జర్వర్ సునయన చౌహాన్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల ఖర్చులపై అవగాహణ సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల ఖర్చులపై అభ్యర్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చౌహాన్ మాట్లాడుతూ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధనలో పూజా తప్పకుండా పాటించాలని సూచించారు. నామినేషన్ దాఖల్లో పేర్కొన్న అకౌంట్



లో నుంచి డబ్బులను వినియోగించుకోవాలని ఎన్నికల ఖర్చు ఎట్టి పరిస్థితుల్లోనూ లక్ష్యకు మించరాదన్నారు. ఎన్నికల్లో ఖర్చు చేసిన పూర్తి వివరాలను 45 రోజుల్లో ఒరిజినల్ డాక్యుమెంట్ ఆర్ఓ కు సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఆడిటర్ వెంకటేశం, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు , పోటీ చేయుచున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి ని సందర్శించిన



**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మహిళ కూలీల శవాలను చూసి దిగ్భ్రాంతి**

**మల్లాపూర్, నేటిధాత్రి:** మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలో ట్రాక్టర్ ప్రమాదానికి గురై మరణించిన మహిళ వ్యవసాయ కూలీల శవాలను మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించారు ఆసుపత్రి లో శవాలను చూసిన జువ్వాడి కృష్ణారావు దిగ్భ్రాంతి కి గురయ్యారు నిన్న జరిగిన ప్రమాదంలో నలుగురుమహిళా వ్యవసాయ కూలీలు మరణించడం అత్యంత బాధాకరమని మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున సహాయం అందేలా చూస్తామని ఈ సందర్భంగా కృష్ణారావు అన్నారు కృష్ణ రావు వెంట మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాసరెడ్డి మాజీ జడ్పిటిసి సభ్యుడు జల పతిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వార్ద సురేష్ మాజీ ఎంపిటిసి సభ్యులు మరిపెల్లి మల్లయ్య మాట్ల సోమయ్య తదితరులు ఉన్నారు.

# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా



**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు**

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో బాగంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు పద్దెనిమిదో వార్డులో జోరుగా ప్రచారం నిర్వహించారు. పల్లె రాజు శ్రీదేవి పద్ధెనిమిధో వార్డ్ లో తనను గెలిపిస్తే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని అశోక్ నగర్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రచారం నిర్వహించారు. 40 ఏండ్లు గా కాంగ్రెస్ పార్టీ లో కార్య కర్త గా కొనసాగుతున్న తనకు పద్దెనిమిదవ వార్డ్ అభ్యర్థి గా స్థానిక మంత్రి వివేక్ వెంకటస్వామి బల పరచారని తెలిపారు. హస్తం గుర్తు కు ఓటు వేసి బారి విజయం అందించాలని కోరారు.

# బ్యాలెట్ పేపర్ల ముద్రణలో అప్రమత్తంగా వ్యవహరించాలి

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, నేటిధాత్రి:** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణలో అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలో బ్యాలెట్ పేపర్ల ముద్రణ కొరకు ఎంపిక చేసిన శారద ప్రింటింగ్ ప్రెస్ ను కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించి ముద్రణ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియ ముగిసిందని,నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అర్హత గల అభ్యర్థులకు నిబంధనల ప్రకారం ఎన్నికల గుర్తులు కేటాయించడం జరిగిందని తెలిపారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో



240 మంది,బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులలో 173 మంది, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులలో 107 మంది,క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 22 వార్డులలో 113 మంది,లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో 60 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు.జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్,4 మున్సిపాలిటీలలో మొత్తం 693 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తులు కేటాయించడం జరిగిందని, ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యం బ్యాలెట్ పేపర్ల ముద్రణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని,ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్,12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మహిళ కన్వీనర్గా జ్యోతి

**పరకాల, నేటిధాత్రి:** పట్టణానికి చెందిన బిఆర్ఎస్ మహిళ నాయకురాలు జ్యోతిని పట్టణ బిఆర్ఎస్ మహిళ కన్వీనర్గా నియమిస్తున్నట్లు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు.పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ,మహిళా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న కడారి జ్యోతి సేవలను గుర్తించి ఈ బాధ్యత అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు.పరకాల పట్టణంలో బిఆర్ఎస్ మహిళా విభాగాన్ని మరింత బలోపేతం చేసి,పార్టీని



ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి





**గుండాల, నేటిధాత్రి:**నాలుగు లేబర్ కొడ్లకు కు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి ఐఎఫ్టియు జిల్లా నాయకులు యాసారపు వెంకన్న మాట్లాడుతూ 12 సంవత్సరాల కాలంలో ఒక్క ప్రజా అనుకూల చట్టాలను లేకపోగా ప్రజలు వివిధ పోరాటాల రూపంలో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడమే గొప్ప విజయంగా చెప్పుకుంటుందన్నారు. ఫిబ్రవరి 12న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని నాలుగు లేబర్ కొడ్లకు కు వ్యతిరేకంగా బిజెపి ఆలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికుల శ్రమదోపిడిని అరికట్టాలని గుండాలలో అమాలి కార్మికుల ఆధ్వర్యంలో గోడపత్రికలు ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు గడ్డం నగేష్,మెంతిని నగేష్, తాటి కృష్ణ,చేబోతు రవి, సత్తు, ధనరాజ్,గడ్డం లాలయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు చింతా నరసయ్య చిరంజీవి విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

# గోపాల్ పూర్ గౌడ సంఘం అధ్యక్షుడిగా సదానందం గౌడ్.

**హనుమకొండ జిల్లా నేటిధాత్రి:** హనుమకొండ 56వ డివిజన్ గోపాల్ పూర్ గౌడ సంఘం సర్వసభ్య సమావేశం స్థానిక గౌడ కమ్యూనిటీ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దూలం సదా నందం గౌడ్, ఉపాధ్యక్షుడిగా దూలం శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శిగా కోల రామకృష్ణ గౌడ్ ఎన్ని కయ్యారు. డైరెక్టర్లుగా దూలం సురేందర్, కాసగోని జనార్దన్, దూలం రమేష్, చింత శ్రీనివాస్, జక్కు శ్రీనివాస్, దూలం పవన్ గౌడులను ఎన్నుకున్నారు.



అనంతరం అధ్యక్షుడు సదానందం గౌడ్ మాట్లాడుతూ గౌడ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

# 33 వ వార్డులో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరు

**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 33 వ వార్డు జనరల్ కావడంతో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎస్ ఎల్ ఎన్ మాధవి బిజెపి తరఫున బచ్చు సౌజన్య బీఆర్ఎస్ తరఫున అలైఖ్య పోటీలో ఉన్నారు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత ఎస్ ఎల్ ఎన్ రమేష్ సతీమణి మాధవి 33 వ వార్డు నుండి కౌన్సిలర్ గా విజయం సాధిస్తే మున్సిపల్ చైర్మన్ పదవి దక్కించుకుంటారని ప్రజలు రాజాకీయా పరిశీలకులు అంటున్నారు



# అభివృద్ధి సంక్షేమతో కూడిన ప్రజాపాలనే నా లక్ష్యం ఎమ్మెల్యే పులివర్తి నాని

- ప్రజా సమస్యల పరిష్కారానికి పల్లె బాట కార్యక్రమం
- మీ ఊరికి.....మీ పులివర్తినాని కార్యక్రమానికి విశేష స్పందన.



**రామచంద్రపురం, నేటిధాత్రి:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సంక్షేమంతో కూడిన ప్రజాపాలన సాగించడమే నా ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్(నాని ) అన్నారు. బుధవారం మండలంలోని రావిళ్లవారి పల్లి గ్రామంలో పల్లెబాట కార్యక్రమంలో భాగంగా మీ ఊరికి. మీ పులివర్తి నాని కార్యక్రమాన్ని అటహాసంగా ప్రారంభించారు. రావిళ్ళవారిపల్లెలో టిడిపి వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రావిళ్ళవారిపల్లి, కమ్మపల్లి, గణేశ్వర పురం గ్రామాలలో ఏర్పాటుచేసిన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తున్నానన్నారు. ఏడాదన్నర కాలంలో చంద్రగిరి నియోజకవర్గంలో అవినీతి, అరాచకాలను అరికట్టి అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు సేవలు అందిస్తున్నానని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సారధ్యంలో సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేస్తారని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని సమస్యలు లేని, అభివృద్ధిలో పరుగులు తీస్తున్న ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు తయారుచేసి నిధులు మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు. గ్రామాలలో ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు, స్మశాన వాటికలు, ఆర్వో వాటర్ ప్లాంట్ లు, మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఎమ్ ఎస్ ఎం ఈ డైరెక్టర్ ఎన్ చిన్నబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు తీస్తున్నదని పేర్కొన్నారు. గ్రామాలలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మీ ఊరికి.. మీ పులివర్తి నాని కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, టిడిపి అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జనార్దన్ చౌదరి, రావిళ్ల గిరి నాయుడు, రమేష్, హరి, మధు, సురేష్, మునిరత్నం నాయుడు, మాజీ సర్పంచ్ మురళి నాయుడు, జయచంద్ర నాయుడు, వసంత్ కుమార్, బాబు నాయుడు, మహేష్, బాలాజీ, సురేష్ నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు...

# కార్పొరేటర్ గా 10 సంవత్సరాలు డివిజన్ అభివృద్ధికి కృషి చేసిన



**నాచారం, నేటిధాత్రి:** అలాగే భరోసా రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్ పుట్టినరోజు వేడుకలను కలిసి ఈరోజు ఏఎస్ఆర్ గార్డెన్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి విచ్చేసి కార్పొరేటర్లు మరియు సాయిజన్ శేఖర్ కు శుభాకాంక్షలు తెలియజేయడమైనది. మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్ చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాజీ కార్పొరేటర్ గంధం జోష్నా నాగేశ్వరరావు కొత్త రామారావు మరియు నియోజకవర్గంలోని పది డివిజన్లో బారాస పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. సుమారు 3000 మంది నాచారం డివిజన్ టీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు కాలనీ సంఘాలు మరియు పుర ప్రముఖులు మునిసిపల్ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

# రౌడీయిజాన్ని అంతం చేయాలంటే బిఆర్ఎస్ గెలిపించాలి.

- వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే,ఎన్నికల ఇంచార్జీ నన్నపనేని నరేందర్
- బిఆర్ఎస్ నుండి ఎన్నికల బరిలో ప్రజా సేవకులు..
- కేసీఆర్ ప్రభుత్వంలో నర్సంపేట అభివృద్ధి
- నర్సంపేట మాజీ పెద్ది సుదర్శన్ రెడ్డి..
- సర్వేలన్ని బిఆర్ఎస్ వైపే..



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణంలో అసైన్ భూములను కాపాడాలన్న, అవినీతి పాలన అంతం చేయాలన్న, రౌడీయిజాన్ని బొందపెట్టాలన్న నర్సంపేట మున్సిపాలిటీపై బిఆర్ఎస్ జెండాను ఎగరవేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. బుధవారం నర్సంపేట పట్టణంలోని గ్రీన్ రిసార్ట్ లో మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి,వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ తో కలిసి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్లుగా ప్రజలకు సేవలు చేసేవారు, నిత్యం ప్రజల్లో ఉండేవారు.. ప్రజల కోసం పనిచేసే అభ్యర్థులు మాత్రమే బరిలో ఉన్నారన్నారు.వ్యాపార వాణిజ్య,విద్యార్థి,యువత,ఇంటిలిజెన్స్,సీఎం చేయించిన సర్వేలో బిఆర్ఎస్ గెలుపుకు అనుకూలంగా తేలిందని,బిఆర్ఎస్ ముంది కాంగ్రెస్ ఓడిపోతుందని స్పష్టం అయ్యిందని పేర్కొన్నారు.ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 30 వేల ఇండ్లు ఇస్తానని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రకటించారు..ఇప్పుడు మున్సిపాలిటీ ఎన్నికలల్లో కూడా మరో 10 వేల ఇండ్లు ప్రకటించడానికి సిద్ధంగా ఉన్నారని పెద్ది జోస్యం చెప్పారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నేను తెచ్చిన 42 కోట్ల నిధులతో కొత్త జీవోలు తెచ్చిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంట్రాక్టర్ అవతారంలో ప్రస్తుతం నర్సంపేటలో నాణ్యత లేని సిసీ రోడ్లు వేస్తున్నారని ఆరోపించారు.తెలంగాణ ఉద్యమంలో వరంగల్ ఉమ్మడి జిల్లాను ముందుండి నడిపించిన వ్యక్తినీ..నాపై వెర్రి కుక్కలతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిల్లర మాటలు మాట్లాడించారు.నాపై మాట్లాడిన వారు.. నర్సంపేట పట్టణ ప్రజలను ఎలా బాగు చేస్తారు అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే సహకారంతో రోజురోజుకు నర్సంపేటలో క్రైం రేటు పెరిగిపోతున్నదని ఆరోపించారు.నాపై కాంగ్రెస్ నాయకులు చిల్లర మాటలు, అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంలో బిఆర్ఎస్ నాయకులు కేసులు పెడితే నేటికీ కేసు ఫైల్ చేయలేదు.ఇక పట్టణ ప్రజలకు రక్షణ ఉంటుందా అని పెద్ది సుదర్శన్ రెడ్డి అవేదన వ్యక్తం చేశారు.ఏ పార్టీ ఐనా మేనిఫెస్టోతో ఎన్నికల్లో పోతారు వాటిని అమలు చేస్తారు..కానీ కాంగ్రెస్ పార్టీ చెప్పిన 420 హామీలు,6 గ్యారంటీలు హామీలు నెరవేర్చకుండా తుంగలో తొక్కారన్నారని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ పేర్కొన్నారు.కేసీఆర్ ప్రభుత్వంలో ఏర్పాటైన వరంగల్ జిల్లాలో హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్స్ మొత్తం నర్సంపేటలోనే ఉన్నాయని తెలిపారు.ప్రజలకు సేవ చేయాల్సిన స్థానిక ఎమ్మెల్యే కాంట్రాక్టు అవతారంలో నాసిరకం పనులతో ప్రజలనుండి దోచుకుంటున్నారని..వీటిపై వచ్చే బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన పనులకు క్వాలిటీ కంట్రోల్ ద్వారా పరిశీలన చేయిస్తాం చర్యలు తీసుకుంటామని చెప్పారు.త్వరలో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే.. ప్రజలు సమహరించి నర్సంపేట మున్సిపాలిటీపై గులాబి జెండా ఎగరవేయలని ఈ సందర్భంగా పట్టణ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కళ్లపెల్లి రవీందర్ రావు, రాయిడి రవీందర్ రెడ్డి,మునగాల వెంకట్ రెడ్డి,లెక్కల విద్యాసాగర్ రెడ్డి,నల్లా మనోహర్ రెడ్డి,మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్,మాజీ ఎంపీపీలు గటికె అజయ్ కుమార్, బాణోతు సారంగపాణి,వేములపల్లి ప్రకాష్ రావు,సత్యనారాయణ,బత్తిని శ్రీనివాస్,గోనె యువరాజు, శంకేశు కమలాకర్,కౌన్సిలర్ అభ్యర్థులు,ఇంచార్జీలు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, నేటిధాత్రి:** విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ క్రమంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు.పాఠశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణం,భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులను పరీక్షలకుహొసన్నద్ధం చేయాలని, 100 శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని, సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.అంతకుముందు మండలంలో టి జి ఐ ఐ సి సంబంధిత భూమిని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల తహసిల్దార్ శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 33 వ వార్డు లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తూడి కాంగ్రెస్ అభ్యర్థి మాధవి

**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి మున్సిపల్ ఎన్నికల ప్రచారం సందర్భంగా 33 వ వార్డు లో ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎస్ ఎల్ ఎన్ మాధవి రమేష్ ఇంటి ఇంటా ప్రచారం నిర్వహించారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగా మహిళలు కు ఉచిత బస్ ప్రయాణం రేషన్ కార్డ్ లు సన్న బియ్యం పంపిణీ ఇందిరమ్మ ఇండ్లు దాదాపు10 లక్షల ఆరోగ్య శ్రీ సి ఎం రీలీఫ్ ఫండు అనేక సంక్షేమ పథకాలనుప్రభుత్వం అమలు చేస్తున్నదని ఓటర్లు కు తెలిపారు 33 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా



మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత ఎస్ ఎల్ ఎన్ రమేష్ కోరారు

# శ్రీ కళ్యాణవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

- అన్ని విభాగాల సమన్వయంతో విజయవంతం చేయాలి : టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం
- తిరుమల తరహాలో ఏర్పాట్లు
- పరిసర గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం
- ఆకట్టుకునేలా విద్యుత్ అలంకరణలు



**చంద్రగిరి, నేటిధాత్రి:** మండలంలో ని శ్రీ నివాసమంగాపురం శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని టీటీడీ జేఈవో వి. వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. ఫిబ్రవరి 8 – 16వ తేదీ వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జేఈవో బుధవారం అధికారులతో ఆలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ, ఫిబ్రవరి 8వ తేదీన ధ్వజారోహణంతో ప్రారంభమై, ఫిబ్రవరి 16వ తేదీన ధ్వజావరోహణంతో ముగియనున్న బ్రహ్మోత్సవాలకు రాజీలేని విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీనివాసమంగాపురం పరిసర ప్రాంతాల గ్రామాల్లో ప్రచార రథాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. తిరుమల తరహాలో భక్తులను ఆకట్టుకునేలా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. శ్రీనివాస మంగాపురం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ విశిష్టత, బ్రహ్మోత్సవాలు, వాహన సేవల ప్రాముఖ్యత తదితర అంశాలపై ఎస్వీబీసీ , సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. అదేవిధంగా, తిరుపతి ప్రధాన ప్రాంతాల్లో, శ్రీనివాసమంగాపురం నలుమూలల విద్యుత్ అలంకరణలు చేపట్టాలని సూచించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఫిబ్రవరి 12వ తేదీన గరుడసేవ రోజున అలంకరించేందుకు లక్ష్మీహారం శోభాయాత్ర, గోదాదేవి మాలలను ఊరేగింపుగా తీసుకొచ్చే మార్గాలను ముందస్తుగా పరిశీలించాలన్నారు. హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతి రోజూ ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు, వాహన సేవల ముందు భజనలు, కోలాటాలు భక్తులను ఆకట్టుకునేలా ఏర్పాటు చేయాలన్నారు. వాహన సేవల ఫిట్ నెస్ ను, పార్కింగ్, పుష్పాలంకరణలు, క్యూలైన్లు, చలువ పందిళ్లు, మొబైల్ మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, పారామెడికల్ సిబ్బంది, అన్నప్రసాదాలు, శ్రీవారి సేవకులు, తదితర ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. టీటీడీ విజిలెన్స్, చంద్రగిరి పోలీసులు సమన్వయం చేసుకుని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేపట్టాలని శాఖల వారీగా అధికారులకు సూచించారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు ఇతర విభాగాల అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆలయ ప్రత్యేకశ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మీ, ఆలయ ప్రత్యేకాధికారి మరియు సీపీఆర్వో డా.రవికి సూచించారు. అనంతరం జేఈవో ఆలయ నాలుగు మాడ వీధుల్లో, వాహన మండపంలో జరుగుతున్న ఏర్పాట్లను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించి, పలు సూచనలు చేశారు. సమావేశంలో ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, డెప్యూటీ ఈవోలు వి.ఆర్. శాంతి, సెల్వం, ఎస్వీబీసీ ఇన్ చార్జ్ సిఈవో డి. ఫణికుమార్ నాయుడు, ఎస్ఇ ఎలక్ట్రికల్ వెంకటేశ్వర్లు, విజివో గిరిధర్, అదనపు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సునీల్, ఏఈవో గోపీనాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నాయకుల జోరు ప్రచారాలు, పార్టీలో చేరికలు...




**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే రెండవ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మార్త మారుతి ప్రచార కార్యక్రమంలో పాల్గొనగా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్థానిక మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆశీస్సులతో రెండవ వార్డ్ అభ్యర్థి పుల్లూరి తిరుమల ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 12వ వార్డు స్వతంత్ర అభ్యర్థి బెజ్జంకి కవితను కాంగ్రెస్ పార్టీలోకి డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి ఆహ్వానించగా వారు పార్టీ కండువా కప్పుకొని పార్టీలోకి చేరారు. గోపతి భాగ్యము గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మహంకాళి శ్రీనివాస్ నీలం శ్రీనివాస్ తీగల రమేష్ రాస సంపత్ ముక్తి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి కళ్యాణ్ చంద్రమోహన్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ కళాశాల ఎదుట బస్సులు ఆపాలి



- ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం అందించిన పిడిఎస్యు నాయకులు

**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ఆర్టీసీ బస్సులు ఆపాలని పిడిఎస్యు విద్యార్థి సంఘం నాయకులు మంచిర్యాల జిల్లా ఆర్టిసి అధికారులను కోరారు.బుధవారం ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్ జిల్లాస్థాయి కార్యవర్గ సభ్యులతో కలిసి అసిస్టెంట్ డిపో మేనేజర్ శ్రీలతకు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో మొత్తం160 విద్యార్థుల సంఖ్య ఉండగా...50 మంది అమ్మాయిలు ఉన్నారని తెలిపారు.కళాశాల ముందు ఆర్టీసీ బస్సు ఆపకపోవడంతో మహిళా విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నామని తెలిపారు.కళాశాల సమయాల్లో బస్సులు కళాశాల ఎదుట నిలిపేలా చర్యలు చేపట్టి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కోరామన్నారు.దీనిపై స్పందించిన ఏడిఎం శ్రీలత డ్రైవర్ సిబ్బందికి బస్సుల నిలుపుదలకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.

# ఎన్నికల ప్రక్రియ పరిశీలన



**పరకాల, నేటిధాత్రి:** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రక్రియను బుధవారం ఎన్నికల పరిశీలకు శివకుమార్ నాయుడు మరియు హనుమకొండ అదనపు కలెక్టర్,ఐఎఎస్ ఎన్.రవి పరిశీలించారు. అనంతరం గణపతి డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ హాల్,డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను పరిశీలించిన అనంతరం పలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్.కన్నం నారాయణ, మున్సిపల్ కమిషనర్ అంజయ్య,తహసిల్దార్ విజయలక్ష్మి,ఎంపీడీవో రవీందర్,ఎంఏఈ రంజిత్,టీపిఓ సుష్మ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కారు టైరు పేలి ఏడుగురు క్షేమం, ప్రమాదం తప్పింది



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నిజాంపూర్ బైపాస్ వద్ద జాతీయ రహదారిపై కారు టైరు పేలి ఒక్కసారిగా పల్టీలు కొట్టింది. జహీరాబాద్లో శుభకార్యానికి వెళ్లి హైదరాబాద్ తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. కారులో ఉన్న పిల్లలతో సహా ఏడుగురు క్షేమంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. 108 సిబ్బంది రఘురాం, శ్రీనివాస్ క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఈ సంఘటన 2026 ఫిబ్రవరి 4న జరిగింది.

# నల్లగండ్ల జనంలోకి పల్లపు సురేందర్

## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ నేత భరోసా



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** ప్రజా సమస్యలే అజెండాగా, క్షేత్రస్థాయిలో ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్ బుధవారం పర్యటించారు. డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్, గుల్మొహర్ పార్క్ మరియు గోపనపల్లి తండా ప్రాంతాల్లో పర్యటించిన ఆయనకు స్థానిక తాగునీటి సరఫరాలో అంతరాయం,మౌలిక వసతుల తాగునీటి సరఫరాలో అంతరాయం మరియు,రేషన్ సదుపాయాలు మరియు పెన్షన్ల మంజూరులో ఎదురవుతున్న ఇబ్బందులు. ?ఈ సమస్యలన్నింటినీ సావధానంగా విన్న పల్లపు సురేందర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు, అనంతరం సురేందర్ మాట్లాడుతూ.. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నల్లగండ్ల డివిజన్లోని ప్రతి గడపకూ ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తామని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని ఆయన భరోసా ఇచ్చారు.

# విటమిన్ బి12 లోపిస్తే ఏయే ఆహారాలను తినాలి..?

మన శరీరానికి కావల్సిన అనేక విటమిన్లలో విటమిన్ బి12 కూడా ఒకటి. దీన్నే సయానో కోబాలమైన్ లేదా కోబాలమైన్ అని పిలుస్తారు. మన శరీరంలో అనేక జీవక్రియలను సరిగ్గా నిర్వహించడంలో విటమిన్ బి12 ముఖ్య పాత్ర పోషిస్తుంది. నాడీ మండల వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. డీఎన్ఏ సంశ్లేషణకు సహాయం చేస్తుంది. విటమిన్ బి12 లోపం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. ఇవి కొందరిలో పలు లక్షణాలను కలగజేస్తాయి. విటమిన్ బి12 లోపం వల్ల కొందరిలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ కొందరిలో స్వల్ప లేదా తీవ్రమైన లక్షణాలు కనిపిస్తాయి. ఇవి ఒక్కొక్కరిలో వేర్వేరుగా ఉంటాయి. విటమిన్ బి12 లోపం వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.




### ఎందుకు వస్తుంది..?

విటమిన్ బి12 మనకు అధికంగా మాంసం లేదా జంతు సంబంధ ఉత్పత్తుల్లో లభిస్తుంది. అందువల్ల మాంసాహారాల్లో ఈ సమస్య కనిపించడం అరుదు. శాకాహారుల్లో, కనీసం కోడిగుడ్లు తినని వారు లేదా పాలు తాగని వారు, పెరుగు, నెయ్యి వంటివి కూడా తినని వారిలో ఈ విటమిన్ లోపం ఏర్పడుతుంది. కొందరు మాంసాహారం తింటున్నా ఇతర పోషకాహారాలను తినకపోవడం వల్ల కూడా విటమిన్ బి12 లోపం ఏర్పడే అవకాశాలు ఉంటాయి. ఆటో ఇమ్యూన్ వ్యాధి ఉంటే అలాంటి వారి శరీరం విటమిన్ బి12 ను సరిగ్గా శోషించుకోలేదు. దీంతో కూడా ఈ విటమిన్ లోపం ఏర్పడుంది. జీర్ణాశయ, పేగుల సమస్యలు ఉన్నా, శస్త్ర చికిత్సలు జరిగిన వారిలో, డయాబెటిస్ లేదా గ్యాస్ ట్రబుల్ మందులను వాడేవారిలో విటమిన్ బి12 లోపం వస్తుంది. విటమిన్ బి12 లోపం ఉంటే తీవ్రమైన నీరసం, అలసట ఉంటాయి. చేతులు, పాదాల్లో స్పర్శ లేనట్లు ఉంటుంది లేదా సూదుల్తో గుచ్చినట్లు ఉంటుంది.

### ఎవరికి ఎంత కావాలి..?

విటమిన్ బి12 లోపం ఉన్నవారిలో కొందరికి చర్మం పాలిపోయి లేదా పసుపు రంగులో కనిపిస్తుంది. నాలుక వాపులకు గురై ఎరుపు రంగులో దర్శనమిస్తుంది. ఆకలి అనిపించదు. ఏ ఆహారం తినాలనిపించదు. బరువు తగ్గుతారు. ఏ విషయంపై కూడా ధ్యాస పెట్టలేకపోతుంటారు. శ్వాస తీసుకోవడంలో సమస్యగా అనిపిస్తుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత లోపిస్తాయి. కొందరు డిప్రెషన్ బారిన పడతారు. చిరాగ్గా అనిపిస్తుంది. ఇక రోజుకు ఎవరికి ఎంత మోతాదులో విటమిన్ బి12 అవసరం అవుతుందనే విషయానికి వస్తే 19 ఏళ్లకు పైబడిన వారికి రోజుకు 2.4 మైక్రోగ్రాముల మేర విటమిన్ బి12 అవసరం. గర్భిణీలకు రోజుకు 2.6 మైక్రోగ్రాముల మేర ఈ విటమిన్ కావాలి. పాలిచ్చే తల్లులు రోజుకు 2.8 మైక్రోగ్రాముల విటమిన్ బి12ను తీసుకోవాల్సి ఉంటుంది. విటమిన్ బి12 లోపం ఉన్నవారికి వైద్యులు మందులను ఇస్తుంటారు. విటమిన్ బి12 ట్యాబ్లెట్లను డాక్టర్ సలహా మేరకు వేసుకుంటే ఈ లోపం తగ్గుతుంది. సాధారణంగా 500 మైక్రోగ్రాముల విటమిన్ బి12 ట్యాబ్లెట్‌ను మింగితే అందులో శరీరం కేవలం 10 మైక్రోగ్రాముల విటమిన్ బి12 ను మాత్రమే శోషించుకుంటుంది.

### ఈ ఆహారాల్లో..

విటమిన్ బి12 మనకు ఎక్కువగా జంతు సంబంధ ఉత్పత్తుల్లో లభిస్తుంది. మటన్ లివర్, కిడ్నీలు, చేపలు, రొయ్యలు, పాలు, చీజ్, పెరుగు, కోడిగుడ్లు, చికెన్ వంటి ఆహారాలను తరచూ తింటుంటే విటమిన్ బి12ను పొందవచ్చు. పలు శాకాహారాల్లోనూ మనకు విటమిన్ బి12 స్వల్ప మోతాదులో లభిస్తుంది. ఫోర్టిఫైడ్ సిరియల్స్, సోయా పాలు, బాదం పాలు, న్యూట్రిషనల్ ఈస్ట్, పుట్టగొడుగులు వంటి శాకాహారాలను తినడం వల్ల కూడా విటమిన్ బి12 లభిస్తుంది. కానీ వీటిల్లో స్వల్ప మోతాదులో మాత్రమే ఈ విటమిన్ ఉంటుంది. ఇలా విటమిన్ బి12 ఉన్న ఆహారాలను రోజూ తింటే ఆరోగ్యంగా ఉండవచ్చు.

# రోజూ వీటిని తినండి..!

## కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు



ప్రస్తుత తరుణంలో అధిక కొలెస్ట్రాల్ సమస్య చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. శరీరంలో కొలెస్ట్రాల్ నిల్వలు పేరుకుపోవడం కారణంగా గుండె జబ్బులు కూడా వస్తున్నాయి. చిన్న వయస్సులో ఉన్నవారు కూడా గుండె పోటు బారిన పడి చనిపోతున్నారు. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా ఉన్నాయని తెలియడం లేదు. దీంతో ముప్పు ఏర్పడుతోంది. కనుక ప్రతి ఒక్కరు వయస్సుతో సంబంధం లేకుండా కనీసం ఏడాదికి ఒకసారి అయినా సరే లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలు చేయించుకుని కొలెస్ట్రాల్ స్థాయిలను చెక్ చేసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. దీని వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా ఉందీ లేనిదీ సులభంగా గుర్తించవచ్చని, కొలెస్ట్రాల్ అధికంగా ఉంటే అందుకు అనుగుణంగా చికిత్స తీసుకోవచ్చని, దీంతో గుండె పోటు రాకుండా అడ్డుకోవచ్చని చెబుతున్నారు. అయితే కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు రోజూ వ్యాయామం చేయడంతోపాటు ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకోవాలి. దీంతో కొలెస్ట్రాల్ లెవల్స్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. ఇక అందుకు ఏమేం ఆహారాలను తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఓట్స్..

కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో ఓట్స్ అద్భుతంగా పనిచేస్తాయి. వీటిల్లో బీటా గ్లూకాన్ ఉంటుంది. ఇది జెల్ లాంటి పదార్థం. కనుక ఓట్స్‌ను తిన్నప్పుడు ఇది మన శరీరంలో కొలెస్ట్రాల్‌కు అతుక్కుపోతుంది. అనంతరం వ్యర్థం రూపంలో బయటకు వస్తుంది. కనుక ఓట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. ఓట్స్‌ను కొందరు రోజూ ఉదయం పాలతో కలిపి తింటారు. లేదా ఓట్‌మీల్, ఉప్మా లాగా ఓట్స్‌ను తయారు చేసి తినవచ్చు. ఓట్స్ లాగే బార్లీ గింజలు కూడా మేలు చేస్తాయి. వీటిల్లోనూ బీటా గ్లూకాన్ ఉంటుంది. ఇది కూడా కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. బార్లీ గింజలను ఉడకబెట్టి తినవచ్చు. లేదా నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజూ తాగవచ్చు. దీంతో కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. అలాగే బాదంపప్పు, వాల్ నట్స్, అవిసె గింజలను తినడం వల్ల కూడా ఉపయోగం ఉంటుంది. వీటిల్లో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఫైబర్, ప్లాంట్ స్టెరాల్స్ కూడా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక రోజూ వీటిని గుప్పెడు మోతాదులో నానబెట్టి తింటుంటే మేలు జరుగుతుంది.

### చేపలు..

చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల రక్త నాళాలు, గుండె కండరాల వాపులు తగ్గిపోతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. తరచూ చేపలను ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. శనగలు, పప్పు దినుసులు, కిడ్నీ బీన్స్ వంటి వాటిల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. వీటిని తింటే కొలెస్ట్రాల్‌ను శరీరం శోషించుకోకుండా చూస్తాయి. దీని వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ఈ పప్పు దినుసులను రోజూ కూరల్లో వేసి తినవచ్చు. లేదా నేరుగా ఉడకబెట్టి తినవచ్చు.

### పండ్లు..

అవకాడోలలో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. యాపిల్ పండ్లు, బెర్రీలు, సిట్రస్ జాతికి చెందిన పండ్లను తింటున్నా కూడా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. బెండకాయలు, వంకాయలు వంటి కూరగాయలు కూడా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయం చేస్తాయి. కనుక వీటిని కూడా తరచూ తినాలి. ఇలా పలు రకాల ఆహారాలను తరచూ తినడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు.

# ఇది.. పిచ్చి మొక్క అనుకుంటే పొరపాటు పడినట్లే..!

మన చుట్టూ పరిసరాల్లో అనేక రకాల మొక్కలు పెరుగుతుంటాయి. వాటిల్లో ఔషధ గుణాలు ఉండే మొక్కలు చాలానే ఉన్నాయి. కానీ వాటి గురించి చాలా మందికి తెలియదు. వాటిని చూస్తే చాలా మంది పిచ్చి మొక్కలని అనుకుంటారు. అయితే అవి అందించే ప్రయోజనాల గురించి చాలా మందికి అవగాహన లేదు. ఇప్పుడు చెప్పబోయే మొక్క కూడా అలాంటిదే. అదే వాము మొక్క. చూసేందుకు ఇది పిచ్చి మొక్కలా ఉంటుంది. కానీ ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. అద్భుతమైన లాభాలను అందిస్తుంది. వాము మొక్క ఆకులు వాము వాసననే కలిగి ఉంటాయి. వీటిని నీటిలో మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. దీంతో అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. వాము మొక్క పలు వ్యాధులను నయం చేస్తుందని వారు అంటున్నారు.

జీర్ణ, శ్వాసకోశ సమస్యలకు..

వాము మొక్క ఆకులు జీర్ణ సమస్యలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఈ ఆకుల్లో ఉండే పలు సమ్మేళనాలు మన జీర్ణ వ్యవస్థలో ఎంజైమ్‌లను యాక్టివేట్ చేస్తాయి. దీంతో జీర్ణశక్తి మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. వాము ఆకుల నీళ్లను తాగడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోవడంతోపాటు కడుపు నొప్పి తగ్గుతుంది. తీవ్రమైన గ్యాస్ సమస్య ఉన్నవారికి ఈ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. శ్వాసకోశ సమస్యలను తగ్గించడంలోనూ ఈ ఆకులు ఎంతగానో ఉపయోగపడతాయి. దగ్గు, జలుబు, ఇతర శ్వాస సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. శ్వాస నాళాలు క్లియర్‌గా మారి గాలి సరిగ్గా లభిస్తుంది. ముక్కు దిబ్బడ నుంచి ఉపశమనం పొందవచ్చు. ఆస్తమా, బ్రాంకైటిస్ ఉన్నవారికి సైతం మేలు జరుగుతుంది.



### రోగ నిరోధక శక్తికి..

వాము ఆకుల్లో థైమోల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ సెప్టిక్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల వాము ఆకులను పేస్ట్‌లా చేసి చర్మంపై రాస్తుంటే చర్మ ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. గజ్జి, తామర వంటి చర్మ వ్యాధుల నుంచి బయట పడవచ్చు. వాము ఆకుల్లో ఉండే మినరల్స్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ గా వచ్చే వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. చిన్నారులకు సైతం ఈ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. వారిలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ వ్యాధుల బారిన పడకుండా ఉంటారు. ఆరోగ్యం మెరుగు పడుతుంది.

వాము ఆకులను నోట్లో వేసుకుని నమిలితే ఎంతో మేలు జరుగుతుంది. ఈ ఆకుల్లో ఉండే యాంటీ మైక్రోబియల్ గుణాలు నోట్లో ఉండే బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. వాము ఆకుల నీళ్లను తాగుతుంటే బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఈ ఆకుల నీళ్లను సేవిస్తే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీని వల్ల క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా ఉంటుంది. వాము ఆకులను నీటిలో వేసి మరిగించి తాగవచ్చు. లేదా ఈ ఆకుల జ్యూస్‌ను కాస్త తీసి దాన్ని కొద్దిగా తేనెతో కలిపి తీసుకోవచ్చు. చర్మంపై పూతగా ఉపయోగించవచ్చు. లేదా మీరు రోజూ చేసుకునే కూరల్లో, ఇతర వంటల్లోనూ వేయవచ్చు. ఇలా ఈ ఆకులతో అనేక లాభాలను పొందవచ్చు.

# వర్షాకాలం.. ఈ కూరగాయలు తినే ముందు 100 సార్లు ఆలోచించండి..!



కూరగాయలు ప్రయోజనకరంగా ఉంటాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎందుకంటే వాటిలో అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. కూరగాయలను క్రమం తప్పకుండా తీసుకుంటే, అనేక వ్యాధుల నుండి ఉపశమనం పొందుతారు. అయితే, వర్షాకాలంలో ఈ కూరగాయలు తినడం ఆరోగ్యానికి మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే, ఏ కూరగాయల గురించి వారు హెచ్చరిస్తున్నారో ఇప్పుడు తెలుసుకుందాం..

### కాలీఫ్లవర్

వర్షాకాలంలో కాలీఫ్లవర్ తినడం మంచిది కాదు, ఎందుకంటే తేమ కారణంగా బ్యాక్టీరియా, పురుగులు పెరిగే అవకాశం ఉంది. కాలీఫ్లవర్‌లో తేమ ఎక్కువగా ఉండటం వలన, అది త్వరగా పాడైపోయే అవకాశం ఉంది. కడుపు ఇన్ఫెక్షన్లకు కూడా కారణం కావచ్చు.

### వంకాయ

వంకాయలలో కూడా టేప్‌వార్మ్ కనిపించే అవకాశం ఉంది. కోసేటప్పుడు పురుగులు కనిపిస్తే, మొత్తం వంకాయను పారవేయాలి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కొన్ని పురుగులు వంట తర్వాత కూడా జీవించగలవు, వీటిని తింటే ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుంది. దాని లార్వా మెదడులోకి ప్రవేశిస్తే, అది ప్రాణాంతక పరిణామాలను కలిగిస్తుంది.

### బీరకాయ

బీరకాయ వర్షాకాలంలో సమృద్ధిగా లభిస్తుంది. ఇది ఫైబర్ పరంగా గొప్ప కూరగాయ. కానీ వర్షాకాలంలో ఇది కీటకాలతో ఉంటుంది. దానిలో ఉండే పురుగులు చాలా చిన్నవిగా ఉంటాయి. ఈ పురుగులను తింటే, అవి శరీరంలోకి ప్రవేశించి మెదడుకు చేరుతాయి. ఇవి ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి.

### క్యాబేజీ

క్యాబేజీ పొరల మధ్య టేప్‌వార్మ్‌లు దాక్కునే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఈ పురుగులు చాలా వేగంగా పెరుగుతాయి. వాటిని శుభ్రం చేసి సరిగ్గా ఉడికించకపోతే, వాటి గుడ్లు జీర్ణవ్యవస్థలోకి ప్రవేశించి శరీరం లోపలికి, మెదడులోకి కూడా చేరుతాయి. మీరు తినాలని అనుకుంటే క్యాబేజీని ఉపయోగించే ముందు నీటిలో మరిగించాలని నిపుణులు సలహా ఇస్తున్నారు.

### క్యాప్సికమ్

క్యాప్సికమ్ లోపలి భాగంలో టేప్‌వార్మ్‌లు ఉండవచ్చు. సరిగ్గా కడగకపోతే, టేప్‌వార్మ్ గుడ్లు శరీరంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్‌కు కారణమవుతాయి.

# మన పూర్వీకులు అరటి ఆకుల్లో ఎందుకు తినేవారో తెలుసా?



మన పూర్వీకుల్లో దాదాపు అందరూ అరటి ఆకుల్లోనే తినేవారు. దక్షిణ భారతదేశంలో కొన్ని ప్రాంతాల్లో నేటికీ చాలా మంది అరటి ఆకులపైనే తినడానికి ఇష్టపడతారు. సాధారణంగా అయితే పండుగలు , శుభకార్యాలు, వివాహాలు, ఇతర ప్రత్యేక సందర్భాలలో అరటి ఆకుల్లో భోజనం చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇది మన పూర్వీకుల నుండి వచ్చిన ఆచారం మాత్రమే కాదు, పర్యావరణానికి మేలు చేసే మంచి మార్గం కూడా. కానీ చాలా మందికి దీని ప్రయోజనాల గురించి తెలియదు. ఆయుర్వేదం ప్రకారం, అరటి ఆకులపై తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇంతకీ, అరటి ఆకుల్లో తింటే కలిగే లాభాలేంటి? ఎందుకు మంచిదో ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.

### రోగనిరోధక శక్తి పెరుగుదల

అరటి ఆకులలో పాలీఫెనాల్స్ అనే యాంటీఆక్సిడెంట్లు, ఇతర సహజ పోషకాలు ఉంటాయి. ఇవి హానికరమైన బ్యాక్టీరియాను నిరోధిస్తాయి. వేడి ఆహారాన్ని అరటి ఆకులపై వడ్డించినపుడు.. ఆకులోని ఈ పోషకాలు తేలికగా ఆహారంతో కలిసిపోయి ప్రత్యేక రుచిని ఇవ్వడంతో పాటు శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుస్తాయి.

### ఆహార రుచిని పెంచుతుంది

మెత్తని అరటి ఆకుపై రుచికరమైన వేడి ఆహారాన్ని వడ్డించినప్పుడు ఒక ప్రత్యేకమైన సహజ వాసన వెలువడుతుంది. ఈ వాసన భోజనాన్ని మరింత రుచికరంగా చేస్తుంది.

### పర్యావరణ పరిరక్షణ

అరటి ఆకులు పూర్తిగా సహజమైనవి. నూరుశాతం భూమిలో కరిగిపోతాయి. వీటిని పారవేసిన తర్వాత సహజంగా కుళ్ళిపోయి నేలకు ఎరువుగా మారుతాయి. ప్లాస్టిక్ లేదా ఇతర పదార్థాల మాదిరిగా ఇవి పర్యావరణానికి ఏ విధంగానూ హాని కలిగించవు.

### వేడి ఆహారం

అరటి ఆకుల్లో వేడి వంటకాలను వడ్డించినపుడు చీలిపోవు. వాటిపై ఉన్న సహజ మైనపు పొర ఆహారం అంటుకోకుండా నిరోధిస్తుంది. అదనంగా, వేడి కారణంగా ఎటువంటి హానికరమైన రసాయనాలు ఉత్పత్తి కావు.

### జీర్ణక్రియకు మంచిది

అరటి ఆకుల్లో తినడం వల్ల జీర్ణక్రియ బాగా జరుగుతుంది. ఆయుర్వేదం ప్రకారం, ఈ ఆచారం శరీరంలో సానుకూల శక్తిని, ఆరోగ్యాన్ని పెంచుతుంది.

అరటి ఆకుల్లో విటమిన్లు బి, సి, ఖనిజాలు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. వీటిలో ప్రతిరోజూ భోజనం తినడం వల్ల మధుమేహం, అధిక బరువు, అజీర్ణం, ఆస్తమా వంటి సమస్యలు తొలగిపోతాయి. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారికి ఈ పద్ధతి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

NOTE: ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు నేటిధాత్రి బాధ్యత వహించదు.)

# ఈ పువ్వు షుగర్ పేషెంట్లకు దివ్యౌషధం!

అరటిపండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి మనందరికీ తెలుసు. కానీ అరటి పువ్వు మన ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో మీకు తెలుసా? అవును. అరటి పువ్వు శరీర ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇందులో ఫైబర్, ప్రోటీన్, కాల్షియం, పొటాషియం, భాస్వరం, ఇనుము వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అంతే కాదు, ఇది అనేక తీవ్రమైన వ్యాధుల నుండి దూరంగా ఉండటానికి సహాయపడుతుంది. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో దీనిని వివిధ వంటకాల రూపంలో తీసుకుంటారు. ఆయుర్వేదంలో దీనిని ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. ఇన్ని ఉపయోగాలున్న ఈ పువ్వు ఎలాంటి ఆరోగ్య సమస్యలకు మంచిది? దీన్ని ఎందుకు తినాలో తెలుసుకోండి.



### డయాబెటిస్

టైప్ 2 డయాబెటిస్ రోగులకు అరటి పువ్వు ఒక దివ్య ఔషధం. ఇది చక్కెర స్థాయిలను తగ్గించి షుగర్ నియంత్రణకు సహాయపడుతుంది. డయాబెటిస్ ఉన్నవారు ఈ పువ్వును క్రమం తప్పకుండా తినాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

### ఒత్తిడి, నిరాశ దూరం

అరటిపండ్లలో మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు, యాంటీ-డిప్రెసెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి టెన్షన్ తగ్గించి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అంతే కాదు అవి భయాందోళనలు, నిరాశ ఎదుర్కోవడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. నెగెటివ్ ఆలోచనల నుండి మిమ్మల్ని దూరంగా ఉంచుతాయి.

### జీర్ణవ్యవస్థ సక్రియం


అరటి పువ్వు ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇది కడుపు సంబంధిత వ్యాధులను దూరంగా ఉంచేందుకు దోహదం చేస్తుంది. కడుపు నొప్పి, వాంతులు లేదా విరేచనాలు వంటి కడుపు సంబంధిత సమస్యలతో బాధపడుతుంటే.. అరటి పువ్వును క్రమం తప్పకుండా తినడం చాలా మంచిది.

### రక్తహీనత

ఇనుము అధికంగా ఉండే అరటి పువ్వు రక్తహీనతను నివారించడానికి ప్రభావవంతమైన ఔషధంగా పనిచేస్తుంది. అంతే కాదు, రక్తహీనతకు సంబంధించిన ఇన్ఫెక్షన్ల నుండి దూరంగా ఉండటానికి కూడా ఇది సహాయపడుతుంది. రక్తహీనతతో బాధపడేవారు అరటి పువ్వును క్రమం తప్పకుండా ఆహారంలో చేర్చుకుంటే మేలు.

(NOTE: ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు నేటిధాత్రి బాధ్యత వహించదు.)




Registration and Stamps Department, Telangana




# “డిఆర్”కక్కుర్తి.. బాధితుల “నోట్లో మట్టి”?


చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888



## కమీషన్ల మీద కమీషన్లు..“డిఆర్”. “నేటిధాత్రి” మీద చిందులు?

## నాకు పెద్ద పెద్ద వాళ్లు తెలుసని “డిఆర్”. “నేటిధాత్రి”ని హెచ్చరిస్తున్నాడు?

## “డిఆర్”కు తెలిసిన పెద్దవాళ్ళు పేదలకు అన్యాయం చెయ్యమని చెప్పారా?

- బాధితుల సొమ్ము కనక దుర్గ చిట్ కంపెనీకి ఇవ్వమని చెప్పారా?
- ఓ నలుగురు బాధితులకు ఎంతో కొంత ఇచ్చి, మిగతా సొమ్ము మింగమని చెప్పారా?
- ”డిఆర్” కు ధైర్యముంటే మీ వెనకాల వున్న పెద్దలేవరో చెప్పండి?
- ఆ పెద్ద నాయకుడినే “నేటిధాత్రి” అడుగుతుంది.
- ”డిఆర్” వెనకాల ఉన్నది మీరేనా అని నిలదీస్తుంది?
- బాధితులందరికీ న్యాయం జరిగేదాకా పోరాటం ఆపదు?

## నాయకుల పేరు చెప్పి తప్పించుకోవాలనుకుంటే “నేటిధాత్రి” విడిచి పెట్టే మీడియా కాదు

## ”నేటిధాత్రి” మీద కేసు వేస్తామంటే బెదిరిపోయే రకం “నేటిధాత్రి” కాదు

హైదరాబాద్, నేటిధాత్రి:

మంచి చెబితే ఈసమాజంలో కొంత మంది వనరు. చెడు మాటలే ఎక్కువగా వుంటారు. కాసులకు కక్కుర్తి పడేవారికి మంచి మాటలు అసలే చెవికెక్కవు. కనకదుర్గ చిట్‌పండ్ విషయంలో నేటిధాత్రి బాధితులకు న్యాయం చేయాలని కోరుతోంది. వారిని ఆదుకోవాలని సూచిస్తోంది. కాని డీఆర్ ఏం చేస్తున్నారు. బాధితుల పక్షాన కాదని, చిట్ కంపనీకి మేలు చేసే దారిలో వున్నారు. అది తప్పని నేటిధాత్రి చెబుతోంది. ఎందుకంటే 8 సంవత్సరాలుగా బాధితులు వాళ్లు పెట్టిన సొమ్ముకోసం ఎదురుచూస్తున్నారు. ఎంతో నమ్మకంతో కనకదుర్గ చిట్ ఫండ్ కంపనీలో చిట్లు వేసుకున్నారు. కంపనీ ఏజెంట్లు చెప్పిన మాటలు విన్నారు. కంపనీపై న మ్మకం పెంచుకున్నారు. కష్టపడి సంపాదించి, రూపాయి, రూపాయి కూడబెట్టుకొని చిట్టీలు కట్టారు. అవసరానికి అక్కరకొస్తాయని ఆశపడ్డారు. కాని ఏం జరిగింది. కంపనీ దివాళా తీసిందని చేతులెత్తేసి చిట్టీలు కట్టిన వారిని శఠగోపం పెట్టాలని చూశారు. బాదితులు లబోదిబోమన్నారు. కష్టపడి సంపాదించుకున్న సొమ్ము, చిట్స్ పంకనీ దోచేస్తుంటే కడుపు నిండా తిండి తినలేక, కంటి నిండా నిద్ర రాక 8 సంవత్సరాలుగా ఏడుస్తున్నారు. సిఎం. రేవంత్ రెడ్డి సర్కారు పుణ్యమా అని వారి ఆశలు తీరే దారి కనిపించింది. చిట్టీలు కట్టిన వారు ఎవరూ తెలంగాణలో మోసపోవద్దని రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. తెలంగాణలో వున్న అన్ని చిట్ ఫండ్ కంపనీలకు ఈ జీవో వర్తిస్తుందని, ఏ కంపనీ బాధితులను మోసం చేయొద్దని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బాధితుల పక్షాన నిలిచారు. ప్రజల సొమ్ము ఎగవేయాలని చూసిన కంపనీలకు హెచ్చరికలు జారీ చేశారు. కనకదుర్గ చిట్ కంపనీ నుంచి బాదితులకు సొమ్ములు చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. కాని ఏమైంది? శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు జిల్లా రిజిస్ట్రార్ బాదితుల పక్షాన కాకుండా చిట్ కంపనీకి మేలు చేసేలా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. బాదితులు అనేక మంది నేటిధాత్రిని ఆశ్రయించారు. ప్రభుత్వం పేదల పక్షాన నిలిస్తే అదికారులు మోసగాళ్లతో చేతులు కలుపుతున్నారు. ఆశలు నెరవేరే సమయంలో ఆ ఆశలు అడియాసలయ్యేలా వున్నాయి. మా సొమ్ము మొత్తం ఆవిరయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని నేటిధాత్రికి తమ గోడు వెళ్లబోసుకున్నారు. దానిపై నేటిధాత్రి దినపత్రిక కథనం రాసింది. బాదితుల పక్షాన నిలిచింది. బాధితులు చెప్పిన విషయాలను చెప్పింది. అంతే డిఆర్‌కు కోపం వచ్చింది. నేటిదాత్రి మీద చిందులేసినట్లు తెలిసింది. నేటిధాత్రి మీద కేసు నమోదు చేస్తానని బెదిరించేలా వ్యాఖ్యలు చేస్తున్నారని సమాచారం అందింది. అసలు నేటిధాత్రి అడిగిందేమిటి? రిజిస్ట్రార్‌వా..లేక రింగ్ మాస్టర్‌వా? అని ప్రశ్నించింది. బాధితులను మోసం చేస్తుంటే నేటిధాత్రి చూస్తూ ఊరుకోవాలా? లేక చాల మంచి పని చేస్తున్నావని శభాష్ అని పొగడాలా? డిఆర్ కమీషన్లకు ఆశపడి బాదితులకు అన్యాయం చేయొద్దని సూచించింది. అది తప్పెలా అవుతుంది? ప్రభుత్వ లక్ష్యానికి గండికొడతావా? ప్రభుత్వ జీవోకు వ్యతిరేకంగా వ్యవహారం నడుపుతావా? అని అడగడం తప్పైపోయిందా? ప్రజలకు అండగా వుంటే ఆ డిఆర్‌ను ప్రజలు జేజేలు కొడతారు. ఎందుకంటే 8 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సొమ్ములో కనీసం దాచుకున్నదైనా చివరకు చేతికొస్తుందని బాదితులు సంతోషపడతారు? తమకు చెక్కులు అందించినందుకు డిఆర్‌కు ప్రజలే కృతజ్ఞతలు తెలుపుకుంటారు. బతికున్నంత కాలం మొక్కుతారు. వందల మంది కుటుంబాలలో వెలుగులు నిండుతాయి. వాళ్లంతా డిఆర్‌ను దీవిస్తారు. అది కాదనుకొని కాసుక కోసం కక్కుర్తి పడితే తిడతారు? శపిస్తారు? నిందిస్తారు? నిందలు వేస్తారు? వాళ్ల ఉసురు తగిలేంతగా తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టిపోస్తారు? బాదితుల జేజేలు కావాలా? వారి శాపాలు కావాలా? కమీషన్లు అందితే చాలనుకుంటున్నారా? అని గుర్తు చేసింది. ఇది కూడా డిఆర్‌కు తప్పుగా తోచింది. నాకు పెద్ద పెద్ద వాళ్లు తెలుసు. నేటిదాత్రిని ఏం చేస్తానో చూడండి? అంటూ గాండ్రిస్తున్నాడట? డిఆర్ నిజంగానే మీకు ధైర్యం వుంటే ఆ పెద్ద వాళ్ల పేర్లు చెప్పండి? ఆ పెద్ద వాళ్ల వద్దకే నేటిధాత్రి వెళ్లి ప్రశ్నిస్తుంది. డిఆర్ వెనుక మీరున్నారట? అది నిజమేనా? బాదితులకు అన్యాయం చేయమని మీరే చెప్పారా? అని నిలదీయడానికి నేటిధాత్రికి పెద్ద సమస్య కాదు? అప్పుడు ఆ పెద్దల పేర్లనే బైటపెడతాం? బాదితులకు న్యాయం జరిగేలా చేస్తాం? డిఆర్ ఎవరి పేరు చెబితే వాళ్ల వద్దకు నేటిధాత్రి వెళ్తుంది. పేదలకు అన్యాయం చేయమని ఎలా చెప్పారో నిలదీస్తుంది? డిఆర్ వెనకాల వున్న ఆ పెద్దలు బాధితులకు అన్యాయం చేసి, చిట్ కంపనీని అండగా నిలబడమని ఎలా చెప్పారో కడిగేస్తాం? నాయకుల పేరు చెప్పి నాటకాలాడితే, కేసులు పెట్టి బెదిరిస్తామంటే నేటిధాత్రి అదిరిపోయే మీడియా కాదు? బాదితులందరికీ న్యాయం జరిగేదాకా నేటిధాత్రి పోరాటం ఆగదు. బాధితులకు న్యాయం చేయమంటే నేటిధాత్రి అంతు చూస్తామంటే బెదిరిపోయేవారు ఎవరూ లేరు? ఇలాంటి బెదిరింపులు మీడియాకు కొత్తకాదు. నేటిదాత్రికి అసలే కొత్త కాదు. అలా బెదిరించి, అక్రమాలు చేసిన వారు ఎంతో మంది ఊచలు లెక్కించారు. ఉద్యోగాలు పోగొట్టుకున్నారు. చేసిన పనికి ఇప్పుడు సిగ్గుపడుతున్నారు. జనం చేత చీకొట్టించుకున్నారు. పైగా ప్రజలకు ఎక్కడా అన్యాయం జరగొద్దన్న సదుద్ధేశ్యంతో 8 సంవత్సరాలుగా గత పాలకులు చేయలేని మంచి పనిని రేవంత్ రెడ్డి సర్కారు చేసింది. బాదితులకు న్యాయం జరగాలని కోరుకుంటోంది. కాని మధ్యలో సైందువుల్లాగా కొంత మంది అదికారులు అడ్డుపడుతుంటే ఆగుతుందా? కురుక్షేత్ర యుద్ధం ఆనాడు ఆగిందా? బాధితుల పక్షాన నేటిధాత్రి చేసే అక్షరపోరాటం ఆగుతుందనుకుంటున్నారా? అక్షరాలు నిప్పు కణికలై మండుతాయి. తప్పు చేసిన వారిని నిప్పులతో కడిగేసేలా అక్షరాలు మండుతాయి. బాదితులే కాదు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కూడా ఒక్కసారి డిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలా పనిచేస్తున్నారో చూడండి. ప్రతిపక్షాలకు మేలు జరిగేలా ఎలా వ్యవహరిస్తున్నారో గమనించండి? 8 ఎనమిది సంవత్సరాలుగా జరగని న్యాయం, బాదితులుకు ఇప్పుడు జరుగుతుంటే డిఆర్ అడ్డుపడుతుంటే కాంగ్రెస్ పార్టీకే నష్టమౌతుంది. సరిగ్గా మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్‌కు చెడ్డ పేరు వస్తుంది. అదును చూసి డిఆర్ ఎలాంటి ఎత్తుగడ వేశారో తెలుసుకోండి. బాదితులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిందించేలా డిఆర్ వ్యవహార శైలిని అర్ధం చేసుకోండి. పైగా నా వెనుకు పెద్ద పెద్ద వాళ్లు వున్నారంటూ చూపించేంది కూడా కాంగ్రెస్ నాయకులనే...అంటే కాంగ్రెస్ నాయకుల చేతనే, కాంగ్రెస్ కన్ను పొడవాలని డిఆర్ చూస్తున్నారు. డిఆర్ చిట్ కంపనీకి అనుకూలంగా వుంటే కమీషన్ల మీద కమీషన్లు వస్తాయి. కాని అదే డిఆర్ బాదితుల పక్షాన నిలిస్తే, కాంగ్రెస్ పార్టీ ఓట్లు వస్తాయి? ఇదైనా కాంగ్రెస్ నాయకులు తెలుసుకుంటే ఎంతో మంచిది. లేకుంటే బాధితులు చేసే ప్రచారం మూలంగా కాంగ్రెస్‌కు నష్టం వస్తుంది. 8 సంవత్సరాలు ఏమీ చేయని పార్టీకి సానుభూతి పెరుగుతుంది. మంచి చేయాలకున్న కాంగ్రెస్ మీద వ్యతిరేకత పెరుగుతంది. ఇలా కొంత మంది అధికారులు తమ సొంత లాభం కోసం ప్రభుత్వాన్ని అబాసు పాలు చేస్తున్నారు. ఈ డిఆర్ బాధితులకు చెందిన చెక్కులు చింపేశారని తెలుస్తోంది. చిట్ కంపనీలు చెప్పిన వారికి చెక్కులు జారీ చేసినట్లు కూడా సమాచారం వుంది. ఇలా బాధితులకు అడుగడుగునా అన్యాయం చేసే డిఆర్ చర్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలి. జరుగుతున్న అక్రమ వ్యవహారాన్ని బట్టబయలు చేయాలి. బాధితులకు న్యాయం జరగాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలి. బాదితుల కళ్లలో ఆనందం నిండాలి. అందుకోసం నేటిధాత్రి ఎంత దూరమైనా వెళ్తుంది. నేటిధాత్రి మీద పెంచుకోవాల్సింది కోపం కాదు..జరగాల్సింది బాధితులకు న్యాయం. ఒక్కసారి కాంగ్రెస్ నాయకులు రంగంలోకి దిగితే ఆ కథే వేరుగా వుంటుంది. బాధితులకు పూర్తి న్యాయం జరుగుతుంది. చిట్ మోసాలు, డిఆర్ సహకారాలు అన్నీ వెలుగులోకి వస్తాయి?

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999